వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 15 మే 2023

## అబ్బగొంది కొండపై ప్రేమజంట మృతదేహాలు..?

**మదనపల్లెక్రైం, మే 14 ప్రభాతవార్త :**



కొండ కొంద వున్న ద్విచక్రవాహనం అనుమాస్పంగా ఉన్న మృతదేహాల చిత్రం

మదనపల్లె రూరల్ మండలం కొత్తవారిపల్లి పంచాయితీ అబ్బగొంది అటవీప్రాంతంలోని కొండపై ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. 5 రోజుల క్రితం ఎపి02ఎజడ్3489 నెంబర్‌గల ద్విచక్రవాహనంను కొండ కింద వదిలి కొండపైకి వెళ్లినట్లు సమాచారం. అప్పటి నుంచి కిందికి రాకపోవటంతో స్థానికులు కొండపైకి వెళ్లి ఆరా తీయగా, రెండు మృత దేహాలు కనిపించినట్లు తాలుకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే మృతదేహాలు వున్న ప్రాంతం అటవీ ప్రాంతం కావటంతో పోలీసులు సోమవారం ఉదయం కొండపైకి వెళ్లి గాలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిఇలా వుండగా కొండ కింద వదిలి వెళ్లిన వాహన నెంబర్‌ను పరిశీలించగా, వాహనం అనంతపురం జిల్లా రిజిస్ట్రేషన్‌గా గుర్తించారు. వాహనం అనంతపురం జిల్లా ఉదిరిపికొండ, ఇంటి నెంబర్ 1-117 ఇంటికి చెందిన ఎం.ధనంజయ కుమారుడు ఎం. వెంకట్రమణ పేరుతో వున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియరావాల్సి వుంది.

## అచ్చంనాయుడును కలిసిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, మే 14ప్రభాతవార్త:**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చంనాయుడును విజయవాడలో ఆయన స్వగృహంలో ఆదివారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు పరిణామాల గురించి, రాబోయే ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలని పలు విషయలపై చర్చిం చారు. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసానిచ్చి వైసిపి ప్రభుత్వం అరాచకాలు ప్రజలకు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించాలని అచ్చంనాయుడు రాంప్రసాద్‌రెడ్డికి సూచించారు.

# ముగ్గురు మిత్రుల అండతో దివికి ఎదిగిన ఒక్క పుత్రుడు

### - వీరి వ్యాపార సామ్రాజ్యాన్ని ఎక్స్‌పోర్టర్లకు ధీటుగా సాగించిన వైనం

**ఓబులవారిపల్లె, మే 14, ప్రభాతవార్త:**

రామాయణ, మహాభారతం ఇతిహాసాలలో కుటుంబ విబేదాలు, అన్నదమ్ముల స్వార్థాలతో విబేధాలు వచ్చి యుద్ధాలకు దారితీసిన సంఘటనలున్నాయి. అయితే వీరి వ్యాపార లావాదేవీల కోసం పాలల్లో నీళ్ల వలె కలిసి మెలసి ఈ ముగ్గురు మిత్రులు అనుబంధాలు చెప్పేందుకు అతిశయోక్తి ఉండదు. అంతేకాకుండా ఆ ముగ్గురు మిత్రలతో ఒక్క పుత్రుడు ముగ్గురాయి వ్యాపారంలో అందనంత ఎత్తుకు ఎదిగి వారి వ్యాపార సామ్రాజ్యాన్ని ఎక్స్‌పోర్టర్లకు ధీటుగా వ్యాపారాలు సాగిస్తున్న వైనం. అంతేకాకుండా అకౌంట్ సెక్షన్, బ్లాస్టింగ్ సెక్షన్, మైనింగ్ సెక్షన్, లోడింగ్ కాంట్రాక్టర్ పద్ధతులు వీరు విధులు నిర్వహిస్తూ ఉంటారు. అయితే అన్ని విధాలా వ్యాపార లావాదేవీలకు సహకరిస్తూ వ్యాపారం సుగుముఖం కావడానికి వీరి స్నేహపూర్వక హస్తాలు అందించుకొని రాయి పంపకాలలో తనదైన శైలిలో ఎటువంటి పొరపక్షాలు లేకుండా వ్యాపార లావాదేవీలుసాగిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల జీఎక్స్ మరియు ఓఎస్ఎన్ ఎక్స్‌పోర్ట్ కంపెనీల నుంచి కొందరు లోపాయికార ఒప్పందాలు కుదుర్చుకొని సగం నీకు, సగం నాకు అన్న చందంగా ముగ్గురాయిని తరలిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. విధులు నిర్వహిస్తున్న వారికి 3 లారీలు, మరొకరికి 3 లారీలు, ఇంకొకరికి 2 లారీల చొప్పున లారీలు కూడా వీరివే కావడం విశేషం.



ఇదిలా ఉండగా అందిన కాడికి దండుకుంటూ వ్యాపార లావాదేవీలు సాగిస్తూ వీరి నుంచి బినామీ పేర్లతో డీవోలు కట్టిన ముగ్గురాయిని ఒక్క పుత్రుడి అండతో వ్యాపార సామ్రాజ్యాన్ని 3పువ్వులు, 6 కాయలుగా విరాజిల్లుతోందని చెప్పవచ్చు. ఒక్క లిఖిత లనే కంపెనీ ముగ్గురాయి వ్యాపార లావాదేవీలు బినామీ పేర్లతో కొనసాగిస్తోందనే ఆరోపణలున్నాయి. అంతేకాకుండా అక్రమ ముగ్గురాయి తరలించిన అధికారులపై విజిలెన్స్ దాడులు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## క్రీడా మైదానంలో ఏరులై పారుతున్న మద్యం..!

### పేరుకు క్రీడలు... మద్యం మత్తులో యువత

### ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు ఎడతెరపిలేకుండా మద్యం సేకరణ

### సెలవు కావడంతో స్కూల్ రూమ్ మద్యం బాబుల అడ్డా

**నందలూరు, మే 14 ప్రభాతవార్త**



జడ్‌పి క్రీడా ప్రాంగణంలో ఫైల్ ఫోటో

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని ఆరవ నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆటలతో క్రీడాకారులతో సందడిగా ఉండాల్సిన మైదానం మద్యం బాబుల అడ్డాగా మారిపోయిందని స్థానికంగా ఉన్న ప్రజలు అంటున్నారు. మద్యపానం బహిరంగ ప్రదేశాల్లో స్వీకరిస్తే కఠినచర్యలు చేపడుతున్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ ఈ క్రీడా మైదానంలో నిత్యం మద్యం సేవించేవారు కనపడుతూనే ఉంటారు. క్రీడా మైదానంలోనికి వచ్చిన చిన్నపిల్లలు మద్యం తాగుతున్నవారిని చూసి ఆ అలవాట్లకు ఎక్కడ బానిసలు అవుతారోనని తల్లిదండ్రులు పిల్లలని క్రీడామైదానంలో పంపించేందుకు భయపడే పరిస్థితి నేడు ఈ మైదానంలో ఉంది. మద్యం సేవించినవారు గట్టిగా అరుస్తూ చుట్టుపక్కల నివాసం ఉంటున్నవారికి ఇబ్బందులు కలిగిస్తున్నారని ఒకటికి రెండుసార్లు పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికి ఎటువంటి ఫలితం లేకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. క్రీడా మైదానంలో ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ మందుబాబులకు అడ్డాగా మారిపోయిందని పలుమార్లు వార్తా కథనాలు వచ్చినప్పటికీ స్థానికంగా ఈ క్రీడా మైదానం సంబంధించిన పాఠశాల ఇక్కడ లేకపోవడంతో దీనిపై దృష్టి పెట్టేందుకు ఆ పాఠశాల వారు కూడా ముందుకు రాలేని స్థితిలో ఉన్నారు. స్వచ్ఛంద సంస్థలు క్రీడా మైదానంలో వాకర్స్, క్రీడాకారుల కోసం వేసినటువంటి కుర్చీలను వారికి నచ్చినచోటికి తరలించి ఒక బార్‌లాగా తయారు చేసుకోవడం చూస్తుంటే వారు ఎంతకు బరితెగించారో అర్థమవుతుంది. గ్రౌండ్ ప్రాంగణంలో ఉన్న మండల పరిషత్ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కలిగించి యధేచ్ఛగా మద్యం బాటిళ్లను కూడా నిల్వ ఉంచారని చుట్టూ ఉన్న ప్రజలు అంటున్నారు. ఇకనైనా పోలీసులు ఈ క్రీడా మైదానంపై నిఘా పెట్టి మద్యం బాబుల నుంచి స్థానికులకు, క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుకుంటున్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 6430 కేసులు పరిష్కారం

### - రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచిన వైఎస్ఆర్ జిల్లా

### - కేసులు పరిష్కారం అయ్యేలా కృషిన వారికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్పీ

**కడప క్రైం, మే 14, ప్రభాతవార్త:**



జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 6430 కేసులు పరిష్కరించి రాష్ట్రంలోని 28 పోలీసు జిల్లాలో 7వ స్థానంలో నిలిచేలా కృషి చేసిన పోలీసు అధికారులు, కోర్టు ప్రాసెస్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సెల్ విభాగ సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు. రాజీ కాదగిన కేసుల లో కక్షిదారులు, ముద్దాయిలను ఆయా కోర్టు పరిధిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మెగా లోక్ అదాలత్‌లో 938 ఐపీసీ కేసులతో పాటు ఎక్సైజ్, ఇతర పెట్టీ కేసులలో నేరాలు ఒప్పుకున్నందున చట్టాన్ని ఉల్లంఘించిన వారికి సంబంధిత న్యాయమూర్తులు జరిమానా విధించారు.

## పెద్దఎత్తున హనుమాన్ జయంతి వేడుకలు

### అలరించిన హరేరామ, చెక్కభజనలు

### భారీఎత్తున అన్నదానం, ఊరేగింపు

### స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొరముట్ల



జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు, ప్రత్యేక పూజలు నిర్వహించిన కొరముట్ల

**చిట్వేలి, మే 14 ప్రభాతవార్త**

చిట్వేలి మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం పెద్దఎత్తున నిర్వహించారు. రాజుగుంట క్రాస్‌రోడ్డులో ధర్మకర్త రామచంద్రయ్యస్వామి, తిమ్మాయపాలెం క్రాస్‌రోడ్డులో ధర్మకర్త నాగేశ్వరమ్మ, బ్రాహ్మణవీధిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల నందు దేవాదాయ పెద్దలు సూరో ్యదయం మొదలు ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. హరేరామ కీర్తనలు, చెక్కభజనలు, పౌరాణిక నాటకాలు తదితర కార ్యక్రమాలను నిర్వహించారు. శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తిమ్మాయపాళెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అభయాంజనేయ ఆలయంలో ఎం.రాచపల్లె గ్రామస్థులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తాను తెలిపారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, వైసిపి నాయకులు మలిశెట్టి వెంకటరమణ, గిరిబాబురాజు, సుధీర్‌రెడ్డి తదితరులు పలుచోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు అడుగుల పంచలోహపు ఆంజనేయస్వామి విగ్రహాన్ని చౌడవరం వెంకటనరసింహారెడ్డి(బాబు) చిట్వేలి ఆంజనేయస్వామి గుడికి బహుకరించారు. రాజుగుంట క్రాస్ నందు ధర్మకర్త రామచంద్రయ్య ఏర్పాటు చేసిన చింతామణి పౌరాణిక నాటక ప్రదర్శనలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. బ్రాహ్మణవీధి యువత, మహిళలు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని చిట్వేలి గ్రామ పురవీధుల్లో సాయంత్రం ఊరేగిస్తూ తీర్థ ప్రసాదాలను అందరికి పంచిపెట్టారు. తిమ్మాయపాళెం క్రాస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎం.రాచపల్లి గ్రామ ప్రజలు పెద్దఎత్తున సహకరించినట్లు ధర్మకర్త నాగేశ్వరమ్మ తెలిపారు.

## రాజంపేటలో ఘనంగా హనుమ జయంతి



వరదయ్యగారిపల్లెలో ప్రత్యేక పూజలు అందుకొన్న అంజనీపుత్రుడు, వైబిఎన్ పల్లెలో హనుమంతునికి పాలాభిషేకం చేస్తున్న పురోహితుడు

**రాజంపేట అర్బన్, మే 14 ప్రభాతవార్త**

అంజనిపుత్రుడు హనుమంతుని జయంతి వేడుకలు ఆదివారం రాజంపేట మండలంలో ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుంచే ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజంపేట పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పురోహితులు రవి, హరి, స్వామిలు పవన స్తుతునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గజమాలలతో అలంకరించారు. అలాగే వైబిఎన్ పల్లెలో అభయాంజనేయస్వామికి ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పురోహితుడు ప్రత్యేక పూజలు, పాలాభిషేకం, అభిషేకాలు నిర్వహించారు. రాయచోటి రోడ్డులోని ఎస్ఆర్ పాలెంలో ఆంజనేయస్వామికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. వరదయ్యగారిపల్లెలో ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలను హనుమ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. రేణింతల గ్రామంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ సర్పంచ్ లక్ష్మీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. పంచామృతాభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛర్మన్ ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యమ్మ దేవతను దర్శించుకున్న రాష్ట్ర సచివాలయాల సలహాదారుడు



**ఓబులవారిపల్లె, మే 14, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సత్యమ్మ జాతర సందర్భంగా అదే గ్రామానికి చెందిన ఏపీ రాష్ట్ర సచివాలయాల సలహాదారుడు ప్రకాష్ ధనుంజయరెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ప్రతి ఏడాది అమ్మవారికి దూపదీపనైవేద్యాలు సమర్పించడంతో పాటు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం సత్యమ్మ దేవత అని ఆమెను నమ్ముకొని గత ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా జాతర కార్యక్రమాలు చేపడుతుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, సుధాకర్ రాజు, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ద్వారక

**రామాపురం, మే 14ప్రభాతవార్త:**



మండలంలోని సుద్దమళ్ల గ్రామం ఓబుల్‌రెడ్డిగారిపల్లెలోని శ్రీ అభయహస్త ఆంజనేయస్వామి గుడిలోను నల్లగుట్టపల్లె గ్రామం బిసి కాలనీలోని ఆంజనేయస్వామి గుడిలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిని శాలువతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని, శ్రీ ఆంజనేయస్వామి కరుణకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట ఆంజనేయ రెడ్డి, నాగేంద్ర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ దినోత్సవ ఉత్సవం

**పీలేరు, మే 14 ప్రభాతవార్త**



స్థానిక ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోబోదేషా మాతృ మూర్తి హసీనాబి, కుమార్తె చాందినిల జ్ఞాపకార్థం ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లు కు సుమారు 200 మందికి పండ్లు, రొట్టె, పాటు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయస్వామి హనుమాన్ జయంతి

**కడప వైద్యవిభాగ, మే 14, ప్రభాతవార్త:**

కడప వక్కలపేటలో వెలసిన శ్రీప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం జయంతి ఉత్సవాలు ఆలయ ధర్మకర్తలు నాగేంద్ర, నాగ సుబ్బయ్య ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటల నుంచి గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం 8 గంటలకు పంచామృతాభిషేకం 10 గంటలకు అష్టోత్తర శతనామవళి జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తరువాత దేవాలయం పక్కనే ఉన్న అశ్వత్ నారాయణస్వామి నాగులకట్టను నవగ్రహాలను దర్శించి అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కడప నగర మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు రామలక్ష్మీరెడ్డి, అదే విధంగా దుర్గా మల్లికార్జునరావు, వరి కుమారుడు దుర్గాప్రసాద్, నగరంలోని ప్రముఖులు తదితరులు ఉత్సవాలకు హాజరై స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**బద్వేలు అర్బన్, మే 14, ప్రభాతవార్త:**

బద్వేల్ పట్టణంలోని సిద్దవటం రోడ్డు ఫైర్ ఆఫీస్ సమీపంలో వెలసిన మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆంజనేయస్వామి దేవస్థానము నందు రెండు రోజులుగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను వల్లంకొండు వెంకటరమణ ఆలయ ధర్మకర్త వార్త రిపోర్టర్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి జయంతి వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం పంచామృత సుద్దోదక అభిషేకం అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి ఆదివారం తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. అనంతరం భక్తుల చూపరులకు కనువిందుగా శ్రీ హనుమాన్ వ్రతం అశేష భక్తుల ఆధ్వర్యంలో జరపడమైనది మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమానికి పట్టణ ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగింది సాయంత్రం హనుమంతుని గ్రామోత్సవమునకు పట్టణంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో భజనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకుంటూ చూపరులకు కనువిందుగా ఆశేష జనవాహిని మధ్య నిర్వహించడం జరిగినది, గ్రామోత్సవంలో స్వామివారికి అడుగడుగునా భక్తులు నీరు వారు పోసి కాయా కర్పూరం సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టమోటా ధరల పతనంతో రైతుల ఆందోళన

**తంబళ్లపల్లె, మే 14, ప్రభాతవార్త:**



బహిరంగ మార్కెట్‌లో టమోటా ధరలు పతనమై రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించక అప్పుల బాధతతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తంబళ్లపల్లె మండలంలో వ్యవసాయ బోర్లు ఆయకట్టులో సుమారు 500 ఎకరాలకు పైగా టమోటా పంటలు వేశారు. పంట సాగుకు ఎకరాకు సుమారు రూ.లక్షకు పైగానే ఖర్చు చేశారు. ట్రాక్టరుతో భూమి దుక్కి నర్సరీల నుంచి టమోటా మొక్కలు, ఎరువులు, జీవన ఎరువులు, టమోటా కర్రలు, క్రిమిసంహారక మందులు, కూలీల కోసం రూ.లక్షకు పైగా ఖర్చు చేయక తప్పడం లేదు. టమోటా రైతు తన పంటకు గిట్టుబాటు కావాలనుకుంటే సుమారు 15 కిలోల క్రేట్ కనీసం రూ.300 నుంచి రూ.400 ధర దక్కాలి. అయితే నేడు మార్కెట్‌లో టమోటా 15 కిలోల క్రేట్ ధర రూ.100 మించడం లేదు. దీంతో టమోటా రైతు గిట్టుబాటు ధర లేక టమోటాలను పెరకడానికి కనీసం కూలీ ఖర్చు మిగలకపోవడంతో పొలాల్లోనే వదలక తప్పడం లేదు. మండలంలోని తంబళ్లపల్లె, ఎర్రసానిపల్లె, గుండ్లపల్లె, కన్నెమడుగు, ఎద్దులవారిపల్లె, మర్రిమాకుల పల్లె, రేణుమాకులపల్లి, బాలిరెడ్డిగారిపల్లి, కోసువారిపల్లి, గోపిదిన్నె, కొటాల, కుక్కరాజుపల్లె, గంగిరెడ్డిపల్లి, రెడ్డికోట పంచాయతీలలో రైతులు వందలాది ఎకరాల్లో టమోటా సాగు చేసి చేతులు కాల్చుకున్నారు. టమోటా పంటల కోసం రైతులు అందిన కాటికి ప్రైవేటుగా అప్పులు చేశారు. మరికొందరు రైతులు బబ్యాంకులలో బంగారు నగలు తాకట్టు పెట్టి టమోటా పంటలు వేసి నేడు ఆ నగలు విడిపించుకోవడానికి వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇక కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. టమోటా అవడానికి ఎకరా భూమి ఒక పంట కౌలుకు రూ.10వేలు నుంచి రూ.15వేల వరకు చెల్లించి అదనంగా పంట ఖర్చు చేసి నిండా మునిగిపోయారు. టమోటా రైతుల కష్టాలు వినే నాథుడే కరవయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం టమోటా రైతుల పంట నష్టాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు గిట్టుబాటు ధరకు తగు ఏర్పాట్లు చేయాల్సి ఉంది.

## మిట్స్ అలర్ట్స్ ఆప్ ఆవిష్కరించిన విద్యార్థులు



కురబలకోట, మే 14 ప్రభాతవార్త:

మిట్స్ అలర్ట్స్‌ను విద్యార్థులు రూపొందించారు. ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ విభాగంలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న రసీద్ అహ్మద్, విశ్వనాథ్, అరవింద్‌గౌడ్, వృత్తిక్‌కుమార్, జయప్రకాష్, విభాగాదిపతులు డాక్టర్ చొక్కా నాథం, అసిస్టెంట్‌ప్రొపెసర్ త్రినాథ్ ఆధ్వర్యంలో మిట్స అలర్ట్స్ అనేయాప్‌ను రూపొందించి ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కళాశాలలో జరిగే ప్రతి ఈవెంట్ ఇందులో పొందుపరుస్తారని విద్యార్థులకు మొబైల్స్ ఈయప్‌ను అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈయాప్‌ను కళాశాలకు చెందిన అకడమిక్ కౌన్సిల్ మెంబర్ కె.శిశిర్ ప్రారంభించారు. విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

## సిబిఎస్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



కురబలకోట, మే 14 ప్రభాతవార్త:

సిబిఎస్ఈ పరీక్షాఫలితాల్లో అంగళ్ళుకు సమీపాన ఉన్న బిఈఎస్ మోడల్ స్కూల్ ఉత్తమఫలితాలను సాధించింది. ఈ ఏడాది నిర్వహించిన పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు సిబిఈఎస్‌లో 100శాతం పలితాలు సాధించినట్లు జీవిఐసి కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో ఈ ఫలితాలను సాధించడంతో ప్రతిభ కనపరచిన విద్యార్థులు నుహాముబారక్ ప్రథమశ్రేణి, ఆనం అంబ్రార్‌ఖాన్ ద్వితీయస్థానం, శాలిని మూడవస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను జీవిఐసికరస్పాండెంట్ ఎన్‌వి.రమణా రెడ్డి, ప్రిన్సిపాల్ రమణ, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు ఏకాగ్రత పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యం అవుతాయని కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు.

## ఘనంగా హనుమ జయంతి వేడుకలు

వాల్మీకిపురం, మే 14 ప్రభాతవార్తః



పట్టణ పొలిమేరలలో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచి స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, వడమాల సమర్పణ, కస్తూరిపూజ, తదితర కార్యక్రమానలు వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా జరిపించారు, అంతకు మునుపు తిరుచిపె అధిరో హించిన శ్రీవీరాంజనేయ స్వామి వారు తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని శ్రీ అభయాం జనేయస్వామి వారి ఆలయంలో విశేష పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం, పుష్పపల్లకిలో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని మంచూరు ఆంజినేయ స్వామి వారి ఆలయంతో పాటు వివిధ గ్రామాలలో వెలసిన శ్రీవీరాంజ నేయ స్వామి వారి ఆలయాల వద్ద హనుమ జయంతి వేడుకలు నిర్వహించారు.

## కాంగ్రెస్, ఉగ్రవాదం రెండు కవలలు

– ఉగ్రవాదాన్ని తీవ్రవాదాన్ని ప్రోత్సహించేది కాంగ్రెస్సే



పోరుమామిళ్ళ రూరల్, మే 14ప్రభాతవార్త:

కర్నాకటలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజే మన శత్రుదేశం అయిన పాకిస్థాన్ జెండా బెంగళూరులో ఎగరవేయడం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని తెలియజేస్తుందని కిసాన్‌మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉటి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి దేశంలో ఎక్కడా కూడా ఉగ్రవాద దాడులు, తీవ్రవాద దాడులు, బాంబుపేలుళ్లు జరగడం లేదన్నారు. పాకిస్థాన్ జెండా భారతదేశంలో ఎగరడం భారతదేశ సమగ్రతకు, భద్రతకు చాలా ప్రమాదకరమని, ఈ సంఘటనను ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో పల్లంశెంటి పందరి, మండల ప్రధాన కార్యదర్శి డి. చెన్నకేశవులు, షేక్ సుభాన్, జింకా బాలకృష్ణ

## యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావం

పీలేరు, మే 14 ప్రభాతవార్తః

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సంఘీభావ పాదయాత్రను సోమవారం సాయంత్రం 4గంటలకు పీలేరు టౌన్ చిత్తూరు మార్గంలోని మోడల్‌కాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నుంచి ప్రారంభిస్తున్నారు. కావున కలికిరి మండలంలోని తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు వార్డు కమిటీ సభ్యులు యూనిట్ ఇన్‌చార్జిలు, ఏజెంట్లు, బూతుకన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రఘునాథ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు రూరల్, మే 14 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ , సన్నిహితుడు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి, స్థానికా శ్రీరాములపేట లోని ఎమ్మెల్సీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ సోదరుడు ఆర్. ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్‌విఆర్ ట్రస్టు సభ్యులు, వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య కేక్ కటింగ్ చేసి అట్టహాసంగా నిర్వహించారు , ఈ వేడుకలలో ప్రొద్దుటూరు మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కల్లూరు ప్రసాద్ రెడ్డి , నీలపాల రాముడు, బద్వేలు వాసు, చిలకల కృష్ణారెడ్డి , సాధు ప్రసాద్, పవన్, పుల్లగూర రమేష్ బాబు, షేక్ హాజీ, సుబ్బు, చంద్ర, తేజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిజ్రాను వివాహం చేసుకున్న భానుప్రసాద్ అనుమాదాస్పద మృతి

పోరుమామిళ్ళ రూరల్, మే 14ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ గిరినగర్‌కు చెందిన భానుప్రసాద్ నాలుగేళ్ల క్రితం హి జ్రా మౌనికతో ప్రేమ వివాహం చేసుకున్నాడు. మౌనికని పెళ్లి చేసుకున్నప్పుడు నుంచి భానుప్రసాద్‌ను తల్లిదండ్రులు దూరం పెట్టారు. పోరుమామిళ్ళ పట్టణం కుమ్మర వీధిలో భానుప్రసాద్, మౌనికలు ఒక ఇల్లు అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారు. ఈ మధ్యకాల ంలో వీరిద్దరి మధ్య మన స్పర్ధలు వచ్చాయి. తన మాట వినలేదు అంటూ మౌనిక, భాను ప్రసాద్ మధ్య తరచు ఇరువురు గొడవలు పడుతున్నట్లు మౌనిక చెబుతోంది. తాను ఇంటి లో లేని సమయంలో భానుప్రసాద్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భానుప్రసాద్ తండ్రికి సమాచారం ఇవ్వడంతో తన కొడుకు మృతిపై అనుమానం ఉందని, భానుప్రసాద్ ఒంటిపై గాయాలు ఉన్నాయని పోలీసులకు తండ్రి ప్రసాద్ ఫిర్యాదు చేశారు. అయితే భాను ప్రసాద్ ఒంటిపై ఎటువంటి గాయాలు లేవంటూ ఎస్ఐ హరిప్రసాద్ మీడియా సమావేశం లో తెలియజేశారు. పోస్టుమార్టం తదనంతరం అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని తెలియజేశారు.

## తల్లికి మించిన దైవం లేదు



వాల్మీకిపురం, మే 14 ప్రభాతవార్తః

విద్యార్థులు చిన్న వయస్సు నుంచినే తల్లిదండ్రులు గౌరవించవలసిన అవసరం ఉందని తల్లికి మించిన దైవం లేదని స్థానిక గ్రంథాలయ అధికారి రమాపతి అన్నారు. గ్రంథాలయంలో కొన్ని రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో ఆదివారం మాతదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు యామిని, సచివాలయ డిజిటల్ అసిస్టెట్ సుప్రియాలకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. రమాపతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నవయస్సునుంచే మాతమూర్తిలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు క్రమశిక్షణతో వారు చెప్పే మాటలను విన్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తల్లి గొప్పతనాన్ని సమావేశానికి వివిరంచారు. కార్యక్రమంలో తల్లులు రాధా, భువనేశ్వరి యశోదమ్మ, కళ్యాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగుతోనే అధిక దిగుబడి



వాల్మీకిపురం, మే 14 ప్రభాతవార్తః

ప్రకతి వ్యవసాయ సాగులో 30 రకాల అంతర్ పంటలు సాగుచేయడం వల్ల నిత్యం దిగుబడితో పాటు అధిక ఆదాయం పొందవచ్చునని రైతు సాధికార సంస్త రాష్ట్ర ప్రాజెక్టు ఎగ్జిగూటివ్ రాజేష్, అన్నమయ్య జిల్లా ప్రకతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజరు యశోదమ్మలు అన్నారు. ఆదివారం మండలంలోని చింతపర్తి లో సాగు చేసిన ప్రకతి వ్యవసాయ సగును మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 30 మంది మహిళారైతు బృందం వచ్చి పరిశీలించింది. ఈసందర్భంగా మహిళా బృందం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకతి సాగులో అంతర్ పంటలు సాగు వలన నిత్యం నాణ్యమైన దిగుబడులతో పాటు అధిక ఆదాయం పొంద వచ్చునని సూచించారు. కార్యక్రమంలో ప్రకతి సిబ్బంది శ్రీనివాసులు, పెద్దరెడ్డెయ్య, స్వాతి, రెడ్డిబాషా, హేమలత, మధ్యప్రదేశ్ రాష్ట్ర మహిళలు ప్రకతి సాగు రైతులు పాల్గొన్నారు.

## నాయునివారి తొలిబోణంతో యల్లమ్మ తిరుణాల ప్రారంభం



కేవి.పల్లె, మే 14 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్ట యల్లమదేవి తిరుణాల ఆదివారం చింతమాకుల పల్లెకు చెందిన నాయునివారి తొలిబోణంతో అమ్మవారి జాతర ప్రారంభమైంది. తొలిబోణం చెల్లించి తరువాత వివిధగ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో డప్పు వాయిద్యాలు బాణ సంచావేడుకలతో అమ్మవారి ఆలయానికి విచ్చేసి బోణాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి సాంస్కతిక కార్యక్రమాలు, చెక్క భజనలు, కోలాటాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా కేవి.పల్లె ఎస్సై లోకేష్ గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో వన విఘోర్‌నాయునివారి రాజశేఖర్‌నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, చలపతి నాయుడు, అమరేంద్రనాయుడు, రెడ్డెప్పనాయుడు, పివి.చలపతి నాయుడు, శివపద్మనాయుడు, బలరాంరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజయంతి వేడుకలు

పీలేరు, మే 14 ప్రభాతవార్తః

స్థానిక సదుం మార్గంలో వెలసిన శ్రీఆంజినేయస్వామి దేవాలయంలో వెలసిని శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీలేరు జడ్పీటీసీ ఏటి.రత్నశేఖర్‌రెడ్డి, ఏటి.సుజాతలు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని పూజలు చేశారు. పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కపకు పాత్రులైని ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఉప్పరపల్లె క్షేత్రంలో హనుమాన్ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు క్రైం, మే 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉప్పరపల్లె క్షేత్రం శ్రీ సద్గురు సమర్ధ నారాయణ ఆశ్రమం నందు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీప్రతాప మారుతీస్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పంచామృతాభిషేకం విశేష అర్చన అలంకరణలు నిర్వహించారు. భక్తాదులచే హనుమాన్ చాలీసా పారాయణం రామనామ జపం భజన బృందం వారిచే రామనామ భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి గోపాలస్వామి ఆధ్వర్యంలో జరిగింది.

## ట్రాఫిక్ నిబంధనల ప్రచారం అవసరం

కడప వైద్యవిభాగం, మే 14,

ప్రభాతవార్త:



ట్రాఫిక్ నిబంధనల ప్రచారం ఎంతో అవసరం. ద్విచక్ర వాహన దారులు అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని దిశా మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ ఎస్.రమాకాంత్ అన్నారు. కడప నగరంలో ట్రాఫిక్ నిబంధనల ప్రచా రం ఎంతో అవసరమని ఆయన అన్నారు. మోటారు బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రాయల్ రషీద్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, పోలీసు అధికారులు, గంగయ్య, భాస్కర్, మల్లేశ్వరి, టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు.

## ముస్లింలు విద్య, రాజకీయపరంగా ముందుండాలి

– ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు, సంఘ సేవకులు సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, మే 14,
ప్రభాతవార్త:



ముస్లింల విద్య, రాజకీయ పరంగా ముందుండాలనే లక్ష్యం తోనే ముస్లిం ఐక్యవేదిక పని చేస్తోందని రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. తిరుపతి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ముస్లిం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యాపరంగా ముస్లింలు వెనకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతం త్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా దేశంలో రాష్ట్రంలో ముస్లిం ప్రజలు విద్యకు దూరమవుతున్నారన్నారు. ముస్లింలకు విద్యను అందిస్తే వాళ్ల హక్కుల సాధన కోసం పోరాడతారని ఆయన పేర్కొన్నారు. రాజకీయపరంగా దేశంలో, రాష్ట్రంలో దామాషా ప్రకారం ముస్లింలకు అందాల్సిన హక్కులు అందడం లేదని ఆయన మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు తప్ప అభివృద్ధిని మాత్రం చేయడం లేదని పేర్కొన్నారు. ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో ముస్లిం ఐక్యవేదిక ముందుకు సాగుతోందని తెలిపారు. 2024 సంవత్సరం హాజ్‌కు వెళ్లే ప్రయాణికులపై వేరే రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తుండడాన్ని ప్రభుత్వాన్ని ముస్లిం ఐక్యవేదిక నిలదీయంతో రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ పెద్దలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తుందని తెలపడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జియావుల్ రెహమాన్, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ పులి, జాయింట్ సెక్రటరీ సయ్యద్ నూర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్, మదనపల్లి అద్యక్షులు ఫయాజ్, నజీర్, పెద్దఎత్తున మత పెద్దలు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## కువైట్ పర్యటనకు తెదేపా సీనియర్ నాయకులు



కడప వైద్యవిభాగం, మే 14, ప్రభాతవార్త:

కువైట్ పర్యటనకు తెదేపా సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కడప నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి అమీర్‌బాబుతో కువైట్ దేశానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది. కువైట్‌కు సంబంధించిన పారిశ్రామిక విషయాలపై వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం అమీర్‌బాబు, గోవర్ధన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కువైట్ దేశానికి చెందిన అబ్దుల్ అజీస్ అల్ హాసవి, ఫహద్ అల్ హాసవి, ఖాలిద్ అల్ హాసవి అబ్దుల్ రెహమాన్ అల్ దోసారిలు, రహమతుల్లా షేక్, ముస్తాక్ ఖాన్, ఖదీర్ బాషా షేక్, సయ్యద్ అలీ, విజయ్‌కుమార్, చౌదరి పాల్గొన్నారు.

## 18లోగా దరఖాస్తు చేసుకోవాలి

దువ్వూరు, మే 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు ఎవరైనా కొత్తగా భూములు కొనుగోలు చేసి ఉంటే వారు ఈనెల 18వ తేదీ లోగా రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అర్హులైన వారుంటే వన్‌బి కొత్త నమూనా పత్రం, పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ, సెల్‌ఫోన్ నంబరు తీసుకొని తమ పరిధిలోని ఆర్‌బీకేలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని కలవాలన్నారు. 18లోగా ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

చిన్నమండెం, మే 14ప్రభాతవార్త:

ఆదివారం ఉదయం మండలంలోని కేశాపురం గ్రామ కస్పాకు చెందిన చింత రెడ్డెప్పరెడ్డి దేవళంపేటలో పాలేటమ్మ గుడికి వెళ్లడానికి దేవలం పేట దగ్గర రోడ్డుపై ఆదివారం ఉదయం నడుచుకుంటూ వెళ్తుండగా ఎపి39 ఈఎల్ 0623 నెంబర్‌గల ఇన్నోవా కారును అతివేగంగా అజాగ్రత్తగ నడిపి నడుస్తూ వెళ్తున్న రెడ్డెప్పరెడ్డిని ఢీకొట్టింది. ఈ సంఘటనలో తలకు కాళ్లకు బలమైన రక్త గాయాలు తగిలాయి. అతన్ని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం 1.42 గంటలకు చనిపోడాని రాబడిన ఫిర్యాదు మేరకు చిన్నమండెం పోలీసులు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్న ఎస్ః రమేష్‌బాబు తెలిపారు. సంఘటనా స్థలాన్ని రాయచోటి రూరల్ సిఐ ఎస్. లింగప్ప, ఎస్ఐ డి. రమేష్‌బాబులు పరిశీలించారు.

## గ్రూప్ స్టడీస్‌తో అవగాహన పెరుగుతంది



ఎవరికి వారు చదువుకోవడం ఒక విధానం. అయితే, సామూహిక అధ్యయనం (గ్రూప్ స్టడీ)లో అంతకు పదింతల ప్రయోజనం ఉంటుంది. సమగ్రంగా అర్థం కావడానికి సామూహిక అధ్యయనం అనేది ఒక సానుకూల విధానం.

సామూహిక అధ్యయనంలో పది మంది ఒకే చోట కూర్చున్నా ముందు తమలో తామే చదువుకుంటారు. ఒక స్థాయి అవగాహన ఏర్పడిన తర్వాత మిత్రులంతా పరస్పరం పంచుకోవడానికి సిద్ధమవుతారు. పిల్లలు ఎవరికి వారు చదువుకునేటప్పుడు తనకు అర్థమయ్యిందే నూటికి నూరు శాతం కరెక్ట్ అన్న భావనకు లోనవుతారు. సామూహిక అధ్యయనంలో అలా ఉండదు. తనకు భిన్నంగా ఎదుటి విద్యార్థికి ఎలా అర్థమయ్యిందో తెలిసిపోతుంది. ఒకసారి రాయడం అంటే అది 10 సార్లు చదవడానికి సమానం అంటారు. అలాగే గ్రూప్ స్టడీ అనేది 10 సార్లు తనలో తాను చదువుకోవడానికి సమానం. సామూహిక అధ్యయనంలో అందరూ అన్నీ చదవాల్సిన అవసరం ఉండదు. ఒక్కొక్కరికి ఒక సబ్జెక్ట్ మీద పట్టు ఉన్నా దాన్ని మిగతవారు సులువుగా ఆకళింపు చేసుకునే అవకాశం లభిస్తుంది.

## ఆహ్లాదాన్ని పంచే రూఫ్ గార్డెన్



గ్రౌండ్‌లో స్థలం లేదు. కార్ల పార్కింగ్‌కే సరిపోతుంది. ఇక మొక్కలు ఎక్కడ పెంచాలి? అనే వారు టెర్రస్‌పైన గార్డెనింగ్ ఏర్పాటు చేసు కోవచ్చు. ఇందుకోసం నిర్మాణసమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంజనీర్‌తో మాట్లాడి నీళ్లు లీకేజీ కాకుండా కొన్ని కెమికల్స్‌ను ఉపయోగించేలా చూడాలి. నీళ్లు సాఫీగా వెళ్లిపోవడానికి ఎగ్ ట్రేస్ లాంటివి ఉంటాయి. వాటిని డ్రెయిన్ సెల్స్ అంటారు. కోడిగుడ్ల ట్రేల మాదిరిగా ఉంటాయి. ఇవి మార్కెట్లో దొరుకుతాయి. మట్టిపైన పడ్డనీళ్లు జియో టెక్స్‌టైల్ నుంచి డ్రెయిన్‌సెల్స్‌లోకి వచ్చి అక్కడి నుంచి సాఫీగా అవుట్‌లెట్ గుండా వెళ్లిపోతాయి. డ్రెయిన్‌సెల్స్ పైన జియో టెక్స్‌టైల్‌ను పరవాలి. ఇది గొంగడిలా ఉంటుంది. తరువాత దీనిపై మట్టి, దానిపైన కోకోపిట్, ఆ పైన వర్మికంపోస్ట్ వేసి సమాంతరంగా మిక్స్ చేసి చివరగా దీనిపైన ఇసుక వేసుకోవాలి. ఇసుక తేమను అందిస్తుంది. దీనిపైన లాన్ పరుచుకుంటే ఎంత వర్షం పడినా కూడా నీళ్లు డ్రెయిన్ సెల్స్‌లోకి వెళ్లి, అక్కడి నుంచి అవుట్‌లెట్ గుండా బయటకు పోతాయి. ఇలా చేయడం వల్ల లాన్ ఎప్పుడూ గ్రీనరీగా ఉంటుంది. ఈ లాన్‌లో రెడీమేడ్ జూలా (మూవింగ్ జూలా) తెచ్చిపెట్టుకుంటే సాయంత్రం వేళల్లో కావలసినంత ఆహ్లాదం లభిస్తుంది. లాన్‌లో వాటర్ ఫౌంటెన్ కూడా పెట్టుకోవచ్చు. ఇలా డిజైన్ చేసుకోవడం వల్ల రూఫ్ గార్డెన్ సేదతీరడానికి మంచి ప్రదేశంగా ఉప యోగ పడుతుంది. రాత్రి మాత్రమే సమయం దొరుకుతుంది అనుకునే వాళ్లు రూఫ్ గార్డెన్‌ను లైటింగ్స్‌తో తీర్చిదిద్దుకోవచ్చు. పిల్లలు ముట్టుకున్నా షాక్ కొట్టని లైట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి పూర్తి వాటర్‌ప్రూఫింగ్‌తో కూడా ఉంటాయి.

వాటిలోకి నీళ్లు వెళ్లడం జరగదు. లాన్‌లో వాటిని అమర్చు కోవచ్చు. అభిరుచి ఉన్న వాళ్లు గ్రీన్ వాల్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో ఇష్టమైన బొమ్మ లేదా పేరు డిజైన్ చేయించుకోవచ్చు. ధ్యానం చేసుకోవడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. ఇది ఖర్చుతో కూడుకున్నది అనుకుంటే 9 అంగుళాల గోడను కట్టి దానిపై బుద్ధుని బొమ్మను చెక్కుతారు. ఆర్ట్ వర్క్ ఇది. బుద్ధుడు కూర్చుని ధ్యానం చేస్తున్నట్టుగా ఉంటుంది. ల్యాండ్‌స్కేపింగ్ వల్ల శరీరం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఆరోగ్యం సొంతమవుతుంది.

## ఆడపిల్లలకు అంకితం...



గృహిణిగా ఇంటి నిర్వహణతో పాటు మెరుగైన సమాజాన్ని నిర్మిం చడంలో మహిళల పాత్ర, కృషిని వివరిస్తూ ఇండో టిబెటన్ బోర్డర్ ఫోర్స్ (ఐటీబీఎఫ్) తన అధికారిక ట్విట్టర్, ఫేస్‌బుక్ ఖాతాలో తాజాగా పోస్ట్ చేసిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా విడుదల చేసిన ఈ పాటను ఐటీబీఎఫ్‌లో హెడ్‌కాని స్టేబుల్‌గా పనిచేస్తోన్న అర్జున్ ఖేరియాలా హిందీలో రాశారు. స్వతహాగా సంగీత ప్రియుడైన ఆయన స్వయంగా కంపోజ్ చేసి పాడిన ఈ పాటను ఆడపిల్లలకు అంకితం చేశారు. 'లాడో.. మేరి లాడో..' అంటూ సాగే ఈ వీడియో ('లాడో.. మేరి లాడో'' అంటే 'నా గారాల బిడ్డ' అని అర్థం) డ్యూటీలో భాగంగా దేశ రక్షణలో సైనికుడు చేసే త్యాగం, సైనికుడు, అతడి కుటుంబసభ్యుల మధ్య ఉండే ప్రేమను ప్రతిబింబిస్తుంది.

ఒక సైనికుడు సెలవుల్లో తన కుటుంబంతో గడిపే ఆనంద క్షణాలు, తిరిగి విధులకు వెళ్లే సమయంలో అతడితో పాటు కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురయ్యే దృశ్యాలు, సైనికుడు అతడి కూతురు మధ్య ఉండే అనుబంధాన్ని ఎంతో చక్కగా ఆవిష్కరించింది ఈ వీడియో. అంతేకాదు ఆడపిల్లలను చదివించాలనే సందేశాన్ని చాటింది. 7 నిమిషాల 24 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'బేటీ బచావో.. బేటీ పఢావో' కార్యక్రమాన్ని ప్రమోట్ చేస్తోంది. ఈ వీడియోను యూట్యూబ్‌లో ఇప్పటికే 13వేలకు పైగా చూశారు.

## మిల్లెట్ కన్నా సూపర్ ఫుడ్ ఇంకోటి లేదు...



మిల్లెట్ ఒక సూపర్‌ఫుడ్, ఇప్పటి రోజుల్లో ప్రతి ఒక్కరూ మిల్లెట్స్ ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడుతున్నారు. అయితే వేసవి కాలానికి కూడా మిల్లెట్స్ సరిగ్గా సరిపోతాయి. వేడి వాతావరణాన్ని తట్టుకునే విధంగా మిల్లెట్స్ రుచికరంగానే కాకుండా మంచి పోషకాలను అందించే భోజనంగా ఉంటాయి. సలాడ్‌ల నుండి సూప్‌ల వరకు, వేసవి రోజులకు అనువైన రుచికరమైన, పోషకమైన భోజనంగా మారతాయి. వేసవి వచ్చేసింది, మీ ఆకలిని తీర్చడమే కాకుండా మిమ్మల్ని చల్లగా ఉంచే డైట్‌కి మారాల్సిన సమయం ఆసన్నమైనట్టే.. వేసవిలో ఈ ఫుడ్ శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ గింజలు మిల్లెట్లు కాబట్టి, ఈ వేసవిలో చల్లగా, హైడ్రేట్‌గా ఉండటానికి సహాయపడతాయి.

ఆరోగ్యకరమైన, రుచికరమైన వేసవి వంటకాలను చేయడానికి మిల్లెట్లు గొప్ప పదార్థం. మిల్లెట్లు గ్లూటెన్ రహితంగా ఉంటాయి. వేసవి కాలంలో ఆరోగ్యంగా తినాలని కోరుకునే వారికి ఇవి ఆదర్శవంతమైన ఎంపిక. మిల్లెట్లు సాధారణంగా చలికాలంతో సంబంధం కలిగి ఉంటాయి, అయితే బజ్రా, రాగి, చీనా మొదలైన మిల్లెట్లను వేసవి కాలంలో తినవచ్చు, వాటిని గంజి, సలాడ్‌లుగా, సూప్‌లు, కూరలు ఇతర వంటకాలలో కలిపి తీసుకోవచ్చు.

## చదివింది గుర్తుండాలంటే...



చదివింది గుర్తుండా లంటే పదే పదే చదవాలంటారు. కానీ ఆ పద్ధతి అందరికీ నచ్చకపోవచ్చు. ఇలాంటప్పుడు ఏం చేయాలంటే....

**చూడకుండా రాయాలి ::**

చదివింది మర్చిపోకుండా ఉండాలంటే, చూడకుండా రాయాలి. నేర్చుకున్న పాఠం వల్లె వేయడం కన్నా, చూడకుండా రాసే క్రమంలో మెదడు చదివింది గుర్తు చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫలితంగా పాఠం ఎక్కువ కాలం పాటు గుర్తుండిపోతుంది.

**నేర్పాలి :** చదివింది ఎంత వరకూ ఒంటబట్టిందో తెలుసుకోవాలంటే, నేర్చుకున్న పాఠాన్ని ఇంకొకరికి నేర్పాలి.

**బొమ్మలు, పేజీ నంబరు ::** కొన్నిసార్లు పాఠం, ఆ పాఠం ఉన్న పేజీ నంబరు లేదా ఆ పేజీలో ఉన్న బొమ్మతో సహా గుర్తుండిపోతుంది. ఇలాంటప్పుడు పాఠంలోని అంశం గుర్తురాకపోతే అక్కడ ఉన్న బొమ్మ లేదా పేజీ నంబరు స్ఫురణకు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి.

**కోడ్:** ఒక దీర్ఘమైన సమాధానాన్ని గుర్తుపెట్టుకోవడం కష్టం. అయితే అదే సమాధానంలోని సబ్ హెడ్డింగుల మొదటి అక్షరాలన్నీ కలిపి ఓ కెడ్ వర్డ్‌గా గుర్తుపెట్టుకుంటే, పరీక్ష హాలులో పూర్తి సమాధానం తొందరగా జ్ఞాపకం వచ్చే వీలుంది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

పట్టణంలోని పలు ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయాన్నే ఆంజినేయస్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పుంగనూరురోడులోని శ్రీప్రసన్న ఆంజినేయస్వామి గుడిలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాల ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. రింగ్‌రోడ్డులో ఆంజినేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదాన ప్రసాదం స్వీకరించారు. అప్పారావువీధి, మేధర్‌వీధి, పుంగనూరుడ్డులోని ఆంజినేయస్వామి ఆలయాల్లో జయంతి వేడుకలు వైభంగా జరిగాయి.

## వైభవంగా బసినికొండలో గంగజాతర



మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

పట్టణంలోని 12వ వార్డు రిలయన్స్ పెట్రోల్‌బంక్, బసినికొండ వాసులు ఆదివారం ఘనంగా గంగజాతర నిర్వహించారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి గంగజాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ప్రాంత వాసులు అమ్మవారికి దీలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చు కొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా అమ్మవారి జాతర ఈ ఏడాది వైభవంగా జరిగింది.

## తల్లులకు సేవలు అందిస్తున్న వెలుగు మోహన్‌రెడ్డి

### లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ భాస్కరాచారి



మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

తల్లులకు సేవలు అందిస్తున్న వెలుగుస్కూల్ ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆదర్శ ప్రాయుడని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినిపల్లె భాస్కరాచారి తెలిపారు. జాతీయ మాతృదినోత్సవాన్ని పురష్కరించుకొని ఆదివారం అమ్మచెరువు మిట్ట నుంచి వెలుగు వృద్ధాశ్రమం నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్దులకు టవల్స్, ఫేస్ట్, సోపులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అమ్మస్థానం ఎంతో గొప్పదని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లులు నిరంతరం పరితిపిస్తారని తెలిపారు. ఎంతో మంది తల్లుల బాగోగులు చూస్తున్న వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి సేవలు ప్రసంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఏడిసిఎస్ లయన్ గౌతంరెడ్డి, జడ్సిమహేష్, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మే 14 ప్రభాతవార్త:

మహిళా విషం తాగి ఆత్మహత్యాయత్నానికి ఆదివారం పాల్పడి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మదనపల్లె మండలం గంగన్నగారిపల్లెకు చెందిన దేవేంద్ర భార్య శోభారాణి (23) భర్తతాగి ఇంటికి రావడంతో మందలిం చింది. దీఆంతో ఆగ్రహించిన దేవేంద్ర భార్యను కర్రతో చితకబాదాడు. మనస్థాపం చెందిన ఆమె విషం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు ఆమెను జిల్లా ఆపుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది.

## నిప్పంటుకొని మహిళకు గాయాలు

మదనపల్లెక్రైం, మే 14 ప్రభాతవార్త:

నిప్పంటుకొని మహిళ తీవ్రంగా గాయపడ్డ సంఘటన వాల్మీకిపురం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని చింతపర్తి పంచాయతీ, బోయపల్లెకు చెందిన తుమ్మల మల్లయ్య భార్య శారద ఆదివారం ఉదయం ఇంట్ల వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడింది. మంటలు అదుపుచేసి క్రమంలో భర్త మల్లయ్య కూడా స్వల్పంగా గాయపడ్డాడు. బాదితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు చికత్సలు అందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, మే 14 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెంది న సంఘటన ఆదివారం మదనపల్లెలో జరి గింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె రూరల్ మండలం పెంచుపాడు పంచాయితీ పాశం వారిపల్లెకు చెందిన చిన్న చిన్నప్ప కుమారుడు రామచంద్ర (45) వ్యవసాయం చేసుకొని కుటుంబాన్ని పోషించుకొంటున్నాడు. ఆయన ఆదివారం ఉదయం సొంత పనులపై ద్విచక్ర వాహనంలో వాల్మీకి పురానికి వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో వస్తుండగా, దుబ్బిగాని పల్లె సమీపంలో ఆర్టీసి బస్సు ఢీకొంది. ఈ ప్రమా దంలో తీవ్రంగా గాయపడిన రామచంద్ర అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతునికి భార్య నవనీత కుమార్తె జ్ఞానవేలు ఉన్నారు. విషయం తెలుసుకొన్న తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృత దేహాన్ని శవపంచనామా నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ తెలిపారు.

## 24వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు మే 14, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 24 వ వార్డు మౌలానా ఆజాద్ వీధి లో ఆదివారం నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ప్రజలకు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పార్టీకి అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖలీల్ భాష, నాయబ్ భాష, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, వినోద్ కుమార్, దాదా పీర్, వెలవలి జాకీర్, మేరువమూర్తి , పెన్నా నగర్ మజీద్, గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, పగిడాల కన్నయ్య, చిన్న , ఈశ్వర్ రెడ్డి నగర్ చలమయ్య, రామచంద్రారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తార్కిక ఆలోచనలకు పదును పెట్టేవి కథలు

ప్రొద్దుటూరు మే 14, ప్రభాతవార్త



పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాలమేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆద్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో భాగంగా ఆదివారం ముఖ్య అతిధిగా వచ్చిన రచయిత డికె చదువుల బాబు కథారచన మెలకువలు గురించి విద్యార్థులకు వివరించారు. తాను వ్రాసిన దొంగ ఎవరు?, విజయరహస్యం, అత్తరు దొంగ మొదలగు కథలను చెప్పారు. ప్రశ్నించడం ద్వారా విద్యార్థుల అవగాహనను పరీక్షించారు. కథలను చెప్పించి కథలు తార్కిక ఆలోచలకు పదును పెడతాయని పాఠకుల ఆలోచనా తీరుమ దానికనుగుణంగా మన ప్రవర్తనను సరైన దిశలో మలుచుకొనే సూత్రాలను కథలు తెలియజేస్తాయని లోకజ్ఞానాన్ని కల్గిస్తాయని భావిభారత పౌరులు ఆచరించవలసిన నీతిని సమస్యలను ఎదుర్కోవడానికి గల యుక్తిని ఒత్తిడిని జయించగల శక్తి ని కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో హైస్కూలు ప్రధానోపాధ్యాయులు విద్యావతి గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్, రెహ్మానాఖాన్, శారద విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కలికిరి, మే 14, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ ధర్మకర్తలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహాలకు, ఆలయాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆదివారం ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకొని ఆంజనేయస్వామికి అభిషేకాలు, రుద్రాభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. మర్రికుంట పల్లె పంచాయతీ బయారెడ్డిపల్లె గ్రామంలో ధర్మకర్త ఎల్.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పూజలు చేసి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మర్రికుంటపల్లె పంచాయతీలో పంచాయతీ వార్డు మెంబర్ అంబటి శంకరయ్య, ఆయన సతీమణి రెడ్డమ్మ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేక కార్యక్రమాలు చేశారు. మండల కేంద్రంలో ధర్మకర్తల ఆధ్వర్యంలో పూజలు ఘనంగా చేశారు. దీంతో హనుమాన్ జయంతి కార్యక్రమం విజయవంతం అయ్యింది.

## కురబ, కురమ కుల నూతన కార్యవర్గ ఎన్నికలు



మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

కురబ, కురమ కుల నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగాయి. అన్నమయ్యజిల్లా కార్యవర్గ అధ్యక్షులుగా రవిశంకర్, ప్రధాన కార్యదర్శిగా సహదేవి, కోశాధికారిగి మంజిలి రమణ, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్‌ను ఎన్నుకొన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా మురళి,జిల్లా మహిళా అధ్యక్షురాలిగా జబ్బల కళావతి, మనదపల్లె నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా పద్మావతి, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షునిగా గెవెన్న, జిల్లా యువత కార్యవర్గం, మండలాల కార్యవర్గాన్ని ఎన్ను కొన్నారు. ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షులు నియామకపు పత్రాలను అందజేశారు.

## సమరశీల పోరాటాలకు విద్యార్థులు ఐక్యం కావాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా



మదనపల్లె, మే 14 ప్రభాతవార్త :

జాతీయ స్వతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఐక్యపోరాటాలకు విద్యార్థులు సిద్దం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా పిలుపునిచ్చారు. పట్టణంలో మూడు రోజులుగా ఎస్ఎఫ్ఐ విశిష్ట అంశంపై విద్యార్థులకు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 1970 స్వాతంత్ర్యం, సోషలిజం లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, అల్లూరి సీతారామరాజు సమరయోదులను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కార్పోరేట్ కబంధ హస్తాల్లో పెట్టిందన్నారు. విదేశి యూనివర్శిటిలను ఆహ్వానిస్తూ పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తిక్, ఉపాధ్యక్షులు రమణ నరేష్ నిరంజన్, వెంకట్,జయప్రకాష్ పాల్గొన్నారు.

## కలికిరిలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



కలికిరి, మే 14, ప్రభాతవార్త:

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొంది అధికారం చేపట్టడంతో ఆదివారం కలికిరలో కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఆదాం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలిరెడ్డి సోమ శేఖర్‌రెడ్డి ఇందిరమ్మ కాలనీ వద్ద ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలికిరి క్రాస్ నాలుగు రోడ్ల కూడలి లో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.శ్రీవర్ధన్ చౌదరి పూతలపట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మాతృదినోత్సవం సందర్భంగా నాప్కిన్, టవల్స్, కీచైన్లు పంపిణీ

పోరుమామిళ్ల మే 14, ప్రభాతవార్త



మాతృ దినోత్సవ సందర్భంగా ఆదివారం స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తల్లులకు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. మాతృ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు తల్లిని గౌరవించి పాదాభి వందనం చేయడం మంచి సంస్కృతి అని, మన సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్న తరుణంలో ఆలయ అధ్యక్షుడు తులసి సురేష్ బాబు ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలియజేసిన మదర్ థెరెసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి అందించిన సహకారంతో ప్రగతి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తల్లులకు కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు తులసి సురేష్‌బాబు జనార్దన్ శ్రేష్టి తల్లిదండ్రులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం చేయండి

చాపాడు మే 14, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగలం పేరుతో చేపడుతున్న పాదయాత్ర నేటికీ వంద రోజులు పూర్తి కావడంతో, మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదుకూరు టిడిపి పార్టీ కార్యాలయం నుండి అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర జరుగుతుందని టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని మండల టిడిపి ఇన్చార్జి అన్నవరం సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



జమ్మలమడుగు, మే 14, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామం కోవెలకుంట్ల రోడ్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామిని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రాజకుళాయప్ప, రామచంద్రారెడ్డి, బాబు, విష్ణువర్ధన్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ఆంజనేయస్వామి భక్తులు పాల్గొన్నారు.

## రాజులగురవాయపల్లెలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



జమ్మలమడుగు, మే 14, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం రాజులగురవాయపల్లెలో ఆదివారం ఇదేం కర్మ మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డికి నాయకులు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం భూపేష్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటిం టికి వెళ్లి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన గురించి వివరించారు. ఈ పాలనలో సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని నిత్యావసర వస్తువులు, గ్యాస్, డీజిల్, పెట్రోలు, విద్యుత్తు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు ఇలా అన్ని రకాల ధరలు పెరిగి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడును సీఎం చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో రాజులగురవాయపల్లె నాయకులు చింతా శివరామిరెడ్డి, కిరణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పుల్లారెడ్డి, సాయినాథ్‌రెడ్డి, గంగరాజు, నరేంద్ర, సుమన్, పెద్దన్నారాయణ, పండు, పవన్, భాస్కర్, రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, వేల్పుచర్ల బాబు, చిన్న దుద్యాల అశోక్, ముద్దనూరు రంగారెడ్డి, కుడుమల భాస్కర్‌రెడ్డి, జమ్మలమడుగు కిరణ్‌రాయల్, పొన్నా

## బొలోరా వాహనం ఢీకొని బాలునికి గాయాలు

మదనపల్లెక్రైం, మే 14 ప్రభాతవార్త:

బొలెరో వాహనం ఢీ కొని బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుర్రంకొండలో ఆదివారం వెలుగు చూసిన ఘటనపై పోలీసుల కథనం గుర్రంకొండకు చెందిన హామద్‌బాషా తన భార్య పిల్లలతో స్థానిక గాలివీడు రోడ్డులోని సంఘసముద్రానికి పంక్షన్‌కు వెళ్ళాడు. బంధువులు పంక్షన్‌లో ఉండగా అర్హాన్(8) పిల్లలతో ఆడుకుంటా రోడ్డపైకి వెళ్ళాడు. అదే సమయంలో బొలెరో వాహనం వేగంగా వచ్చి అర్హాన్‌ను ఢీకొని వెళ్ళడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

## ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలు

మదనపల్లెక్రైం, మే 14 ప్రభాతవార్త:

మదనపల్లెలో అర్థరాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈసంఘటన శనివారంరాత్రి మదనపల్లె సిటిఎం రోడ్డులోని ఆరోగ్యవరం, పోతబోలు క్రాస్ వద్ద జరిగింది. సిటిఎం గంగాపురం దళితవాడకు చెందిన రెడ్డిశేఖర్, నరసింహులు, మదనపల్లెలో పెయింటర్లుగా పనిచేస్తున్నారు. సిటిఎం నుంచి ఫ్రెండ్ బైక్‌లో మదనపల్లెకు వెలుతుండగా పోతబోలు క్రాస్ వద్ద టిప్పర్‌కు ఎదురుగా వెళ్ళి డీ కొని గాయపడ్డాడు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

రామసముద్రం మే 14, ప్రభాతవార్త



మండలంలో ఆదివారం జోరుగా భక్తిశ్రద్దలతో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బజారువీధిలో వెలసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ అర్చకులు పార్థసారధి బట్టర్, కులశేఖర్ బట్టర్ మంత్రాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే కేసిపల్లెలో వెలసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గుంతలపేటలో వెలసియున్న శ్రీ వీరాంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం 'మాతృశ్రీ'లో ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం

### – ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా.ప్రమోద

కడప వైద్యవిభాగం, మే 14, ప్రభాతవార్త:



నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్‌లో ప్రతి మంగళవారం ఉచిత సంతాన సాఫల్య సలహా చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్టు డా.వై.ప్రమోద తెలిపారు. శనివారం స్థానిక సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు సంతాన లేమి సమస్యతో బాధపడే దంపతులకు ఈ శిబిరం ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరానికి భార్యాభర్తలు ఇద్దరు కలిసి రావాలన్నారు. ఉచిత డా.కన్సల్టేషన్‌తో పాటు మహిళలకు స్కానింగ్, పురుషులకు సెమెన్ అనాలసీస్ ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి కడప జిల్లా నుంచే కాకుండా రాయలసీమ జిల్లాల నుంచి సంతానం లేని దంపతులు వస్తున్నారన్నారు. అనుభవజ్ఞులైన ఎంబ్రియాలజిస్టులు, ఆండ్రాలజిస్టులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. అత్యాధునిక వసతి సౌకర్యాలు, ల్యాబ్, వైద్య పరికరాలన్నీ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉచిత సంతాన సాఫల్యవైద్య శిబిరాన్ని సంతానం లేక బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకోవాలని అపాయింట్‌మెంట్ కొరకు 7995629110 అనే నంబర్ సంప్రదించాలని కోరారు.

## మోడంపల్లెలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



ప్రొద్దుటూరు క్రైం, మే 14, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టుటౌన్ పరిధిలోని మోడంపల్లెలో ఆదివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. టుటౌన్ సీఐ ఇబ్రహీం, ఎస్సై రెడ్డి సురేష్, సిబ్బంది స్థానిక ప్రజలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో 12,897 కేసులు పైగా పరిష్కారం

### – రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు 5వ ర్యాంక్

కడప లీగల్, మే 14, ప్రభాతవార్త:

జాతీయ న్యా సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆదివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 22 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. కడపలో 5, ప్రొద్దుటూరు 3, రాయచోటి 3, రాజంపేట 1, బద్వేలు 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లె, మైదుకూరు, సిద్దవటం, నందలూరు, రైల్వేకోడూరులలో ఒక్కొక్క బెంచీని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 10486 క్రిమినల్ కేసులు, 243 సివిల్ కేసులు మరియు 2168 ఫ్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగింది. కడప కోర్టులో 5195 కేసులు, ప్రొద్దుటూరు కోర్టులో 917, రాజంపేట కోర్టులో 671, రాయచోటి 771, బద్వేలు కోర్టు నందు 2357, లక్కిరెడ్డిపల్లె నందు 246, రైల్వేకోడూరు కోర్టు నందు 221, నందలూరు 530, సిద్దవటం 188, జమ్మలమడుగు 1151, పులివెందుల కోర్టు 348, కమలాపురం 302 కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందుకు న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, రవాణాశాఖాధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంక్, చిట్‌ఫండ్, లేబర్ శాఖ, మున్సిపల్, ఇతర అధికారులకు వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు, ఎం.ప్రదీప్‌కుమార్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పిటియంలో హనుమాన్ జయంతి వేడుకలు

పెద్దతిప్ప సముద్రం మే 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పిటిఎం గ్రామంలో స్థానిక శ్రీ పార్వతీ సమేత వీరుపాక్షేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయ నిర్వహకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆదివారం రోజున ఉదయం నుంచి గణపతి పూజ. పుణ్య వాచకము. పంచామృతభిషేకం మన్యుసుక్త పూర్వక తేనెతో అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. గణపతి హెూమము. మన్యు సుక్త సాహిత మృతంజయ రుద్ర హెూమము. రామతారక హెూమము. పూర్ణాహుతి ఆకు పూజ వడమాల. విశేషాలంకరణ మహా మంగళ హారతి పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకుని తమ ముక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ఆలయం ఆవరణంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు. ఆలయ నిర్వాహకులు సనగరం పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఎండాకాలం కావడంతో భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. హనుమాన్ విగ్రహానికి చూడముచ్చటగా అలంకరణ చేశామని అనంతరం సాయంత్రం నుంచి రాత్రి వరకు పిటిఎం గ్రామంలోని పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సేవకులు. సనగరం పట్టాభి రామయ్య. బి కొత్తకోటకు చెందిన ఆకుల మల్లికార్జున. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేంపల్లెలో ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

వేంపల్లె, మే 14, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని శ్రీవృషభాచలేశ్వరస్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజుల నుండి హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ఆలయంలో ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో ఆంజనేయస్వామికి దాతల సహకారంతో డ్రై ఫ్రూట్స్ అలంకారం చేసినట్లు ఆలయ చైర్మన్ కురాకుల వెంకటేష్ తెలిపారు. హనుమజ్జయంతి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. స్వామికి ప్రీతికరమైన ఆకుపూజ, వడమాలపూజ చేశారు. డ్రైఫ్రూట్స్‌తో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రాచనేని వేణు, తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఐర్మన్ వెంకటేష్, ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, పాలక మండలి సభ్యులు అరవింద్, బాలాజి, శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ

రాయచోటి, మే 14ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజనేయ స్వామి జెండాలతో విశ్వ హిందూ పరిషత్, బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో శోభయాత్ర ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కొత్తపేట రామాపురం జగదాంబ సెంటర్ శివాలయం చెక్‌పోస్ట్, నేతాజీ కూడలి, బస్టాండ్ సర్కిల్ మీదుగా ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఈ యాత్రలో భారీగా ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీవాసవి ఆర్యవైశ్య అన్నదానసత్రం ఆధ్వర్యంలో అంజన్నకు పట్టువస్త్రాలు



వేంపల్లె, మే 14, ప్రభాతవార్త ః

హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం గండి క్షేత్రంలోని శ్రీవాసవి ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో శ్రీవీరాంజనేయస్వామికి పట్టువస్త్రాలు సమర్పించినట్లు అన్నదాన సత్రం అధ్యక్షుడు రాయవరం శివరావు, గండి వీరాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్‌లు తెలిపారు. అన్నసత్రం నుండి మేళ, తాళాల నడుమ సాంప్రదాయబద్ధంగా వెళ్లి అంజన్నకు పట్టువస్త్రాలు సమర్పించామన్నారు. ప్రతి ఏడాది స్వామికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితిగా వస్తోందన్నారు. అన్నసత్రంలో పూజలు నిర్వహించి నూతనంగా నిర్మించిన అదనపు వసతిగదులు, డార్మెంటరీని ప్రారంభించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, అనుబంధ సంఘాలు, మహిళామండలి, అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రమేష్‌రెడ్డి చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేయండి

లక్కిరెడ్డిపల్లె, మే 14, ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి రాయచోటిలో చేపడుతున్న పాదయాత్రను టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి, మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన లక్కిరెడ్డిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆయన పాదయాత్రకు మద్దతుగా రమేష్‌కుమార్‌రెడ్డి రాయచోటి అన్నమయ్య సర్కిల్ నుంచి రానా, నేతాజీ సర్కిల్, ఆర్టీసీ బస్టాండు వరకు 7 కి.మీ సోమవారం ఉదయం నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త ఉదయం రాయచోటికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అజ్మతుల్లా, రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీహనుమత్‌జయంతి మహోత్సవం

దువ్వూరు, మే 14, ప్రభాతవార్త:



దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీహనుమత్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ఆకుపూజతో అలంకరణ గావించారు. అలాగే స్వామి వారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, గణపతిపూజ, శ్రీరామహోమం, మంగళహారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ చిన్నవీరయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం చిన్నపిల్లల కోలాటం ఆకట్టుకుంది.

## శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నూతన కార్యవర్గం ఎంపిక



రాయచోటి, మే 14ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ చౌడేశ్వరి ఆలయం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు మార్కాపురం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శిబ్యాల విజయభాస్కర్, ట్రెజర్ బొమ్మల వెంకటరత్నంలను గౌరవాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర తొగట వీర క్షత్రియ సేవ సంఘం అధ్యక్షుడు మోడెం వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తోగటవీర క్షత్రియులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

పోరుమామిళ్ళ రూరల్, మే 14ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుండి జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఆదివారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు నచ్చిన బొమ్మలను వేశారు. ఈ సందర్భంగా ఖాసీంవల్లి మాట్లాడుతూ విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించామన్నారు. జూనియర్, సీనియర్ విభాగాలలో విజేతలైన వారికి మంగళవారం బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే ఈ డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆఫ్రిద్, జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపర్, పాఠకులు ప్రకాష్, ఖదీర్, సుబ్రమణ్యం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలు వెలికితీసేంత వరకు ఉద్యమాలు కొనసాగిస్తాం



లక్కిరెడ్డిపల్లె, మే 14, ప్రభాతవార్త:

అనంతపురం గంగమ్మ తల్లి భూములు వెలికి తీసేంత వరకు గంగమ్మ తల్లి సాక్షిగా ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని గంగమ్మ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు ఓ కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఎస్సార్ ఆంజనేయంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె తహసీల్దార్ కార్యాలయం ఎదుట 12 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్ష ఆదివారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామికి ర్యాలీగా వెళ్లి వినాయకుడికి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజుల నుంచి విశ్వ హిందూ పరిషత్ భక్తులు నాయకులు ప్రజా ప్రతినిధులు ఉద్యమాలు చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు స్పందించి అమ్మవారి భూములపై ఆరా తీయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొడవల రామచంద్రారెడ్డి, రామాపురం మండలం వైసీపీ బీసీ నాయకులు గోవిందస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు కొర్లకుంట కృష్ణ, దప్పేల్లి రవిరెడ్డి, సంఘం సభ్యులు తిరుపతి శ్రీరాములు, ఈశ్వరయ్య, వెంకటరమణ, శంకరప్ప బాలయ్య, మురికినాటి ఇంద్రసేన కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, జయన్న గద్దగుండ్ల రాచపల్లి మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాదయాత్రను విజయవంతం చేయాలి

– మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి

సంబేపల్లె, మే 14, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రం రాయచోటిలో జరగబోయే పాదయాత్రను విజయవంతం చేయాలని సంబేపల్లె మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ యువ నేత లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా వంద రోజులు పూర్తి చేసుకున్న ఆయనకు మద్దతుగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ నుంచి మాసాపేట ఠానా నేతాజీ సర్కిల్ మీదుగా బస్టాండు వరకు 7 కి.మీ మేర కొనసాగుతుందన్నారు. మండల వ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీ స్థాయిలో పాల్గొని పాదయాత్రలో విజయవంతం చేయాలని నరసారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిన్నరెడ్డి యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు



దువ్వూరు, మే 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట శ్రీలక్ష్మీ శ్రీనివాస డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ముఎగిశాయి. ఈ పోటీల్లో 25 జట్లు పాల్గొనగా నలుగురికి నిర్వాహకులు బహుమతులు అందించారు. మొదటి బహుమతి పుల్లారెడ్డిపేటకు శివగోపాల్‌రెడ్డి రూ.20వేలు గెలుపొందిన జట్టుకు అందించారు. అలాగే 2, 3, 4వ బహుమతులు అందజేశారు.

## ఘనంగా మాతృదినోత్సవం

తల్లికి పాదాభివందనం చేసిన ఎమ్మెల్యే సోదరులు

రైల్వేకోడూరు రూరల్, మే 14 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లెలో మాతృదినోత్సవం సందర్భంగా తన స్వగ్రామంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తల్లి తులశమ్మకు పాదాభివందనం చేశారు.ఆదివారం మాతృదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివా సులు రెడ్డివారిపల్లెకు వెళ్లి తల్లిని చూసి ఒక్కసారిగా ఆమె పాదాలకు పాదాభివందనం చేసి మాతృదినోత్స వం జరుపుకున్నారు. ఎమ్మెల్యే సోదరుడు కొరముట్ల శేఖర్

## ఐటీఐ సీట్లకు దరఖాస్తులు చేసుకోండి

వేంపల్లె, మే 14, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని కందుల ఓబుళరెడ్డి ఛారిటీస్ ఐటీఐలో ఎలక్ట్రికల్, ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, తదితర ట్రేడ్‌లలో సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రసాదరావు తెలిపారు. ఆయా విభాగాలలో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 6వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## నూతన కూరగాయల మార్కెట్‌కు భూమిపూజ

నెరవేరనున్న వ్యాపారుల చిరకాల కోరిక



రైల్వేకోడూరు రూరల్, మే 14 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను నూతనంగా నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా ఉపసర్పంచ్ తోట శివసాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతోకాలంగా కూరగాయల వ్యాపారులు వర్షంలో ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తేగా ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, సుధాకర్‌రాజు, రమేష్, నాగేంద్ర, వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య, సర పంచ్‌లు నాయిని హరిక్రిష్టా రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, శ్రీరామ్‌వినోద్, దార్ల చంద్రశేఖర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, రమణారెడ్డి, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, భుజంగేశ్వర దేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి



రామాపురం, మే 14ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి గురువారం చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని రామాపురం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రామకృష్ణ గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు నాగభూషణ్‌రెడ్డి కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారంకు వందరోజులు పూర్తి కావడంతో ఆయనకు మద్దతుగా రమేష్‌కుమార్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. లోకేష్‌బాబు పాదయాత్రకు సంఘీభావంగా రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా సర్కిల్ నుంచి మాసాపేట తానాచెక్ పోస్ట్ మదనపల్లి రోడ్డు కొత్తపేట మీదుగా బస్టాండ్, నేతాజీ సర్కిల్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుంది. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులందరూ ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, మండల నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## 16న మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

చిన్నమండెం, మే 14ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఈనెల 16వ తేదీన ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు సదామాధురి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడివో దివ్య తెలిపారు. ఈ సమావేశంలో నీరు, పారిశుద్ధ్యం, జగనన్న గృహాలు, వ్యవసాయం, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం తదితర అంశాలపై చర్చ ఉంటుందన్నారు. కావున సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. అలాగే జడ్పీటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని తెలిపారు.

## వైభవంగా వెల్లాలలో హనుమాన్ జయంతి



రాజుపాళెం, మే 14, ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీవరాయస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేకపూజలు, జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.రాత్రికి ఆలయ కమిటి చేర్మేన్ కానాల విజయలక్ష్మీ అధ్యక్షతన,వైసిపి నాయకులు బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక రథంలో ఒంటె వాహనం పైన శ్రీసంజీవరాయస్వామి పుణ్యక్షేత్రంలోపని మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.భక్తులు భజనలు,కీర్తనలు ఆలపిస్తూ పూజలు నిర్వహించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

పలువురికి అన్నదానం



రైల్వేకోడూరు రూరల్, మే 14 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను సంబంధిత ఆలయ కమిటి ఘనంగా ఏర్పాట్లు చేశారు. వచ్చిన భక్తులకు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా మాధవరంపోడు గ్రామంలో క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సాతుపల్లె మాతమ్మ జాతరకు వేణుగోపాల్‌రెడ్డి రూ.5 లక్షలు వితరణ

రాజంపేట పట్టణం సాతుపల్లెలో మాత



రాజంపేట అర్బన్, మే 14 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం సాతుపల్లెలో మాతమ్మ ఆలయ అభివృద్ధి, జాతర నిర్వహణకు వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెల వేణుగోపాల్‌రెడ్డి 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆలయానికి వెళ్లి 5 లక్షల సొమ్మును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. శనివారం నుంచి 5 రోజుల పాటు మాతమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. ఇటీవలే మాతమ్మ ఆలయంలో విగ్రహాల పటిష్ఠ జరిగింది. ఈ యేడాది మాతమ్మ జాతర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు స్థానిక వైకాపా నేత సత్యాల రామక్రిష్ణ ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు జాతరను ఘనంగా నిర్వహించేందుకు మందరం వేణుగోపాల్‌రెడ్డి తనవంతు సహాయంగా అందించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



చిన్నమండెం, మే 14ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బలిజపల్లిలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా సీతారామస్వామి దేవాలయం హనుమాన్ జయంతిని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామికి అలంకారం చేసి తర్వాత పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచి భజన కార్యక్రమం చేశారు. ఆలయ పూజారి కేశవస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ నాగభూషణం, ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

– కడప టీడీపీ సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య



కడప వైద్యవిభాగ, మే 14, ప్రభాతవార్త:

అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అమ్మ ఆశీస్సులతో ఎంతైనా ఎదగవచ్చునని కడప టీడీపీ సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆదివారం ఉదయం మదర్స్‌డే సందర్భంగా వారి కార్యాలయంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మని మించిన దైవం లేదని బిడ్డ ఆకలితో ఉంటే బిడ్డకు ఆకలి తీరుస్తుంది అదే అమ్మ గొప్పదనమన్నారు. అమ్మకు సేవ చేసుకుంటే స్వర్గంలో స్థానం లభిస్తుందన్నారు.కార్యక్రమంలో అబ్దుల్ రాయల్ కరీముల్లా, పెద్దలు పి.ఉస్మాన్‌ఖాన్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఆరుమూల బాదుల్లా, ఐటీడీపీ ఉపాధ్యక్షులు అజంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దప్పిలేశ్వర అమ్మవారి సన్నిధికి పోటెత్తిన భక్తులు

బద్వేల్ రూరల్, మే 14 ప్రభాతవార్త



శ్రీరామ జయరామ జయ జయ రామ.. నామ స్మరణతో బద్వేల్ మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో మార్మోగుతోంది. అంజన్న ఆలయంలో అంజనేయ స్వామి దీక్షాపరుల సందడితో కాషాయ కళను సంతరించుకుంది. మే 14వ తేదీ ఆదివారం హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి దీక్షాపరులు, భక్తులు భారీగా తరలివస్తున్నారు. గర్భాలయంలో కొలువుదీరిన ఆంజనేయస్వామికి శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సొదరి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకలతో పాటు ఆకు పూజ కార్యక్రమం. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి వసుద ట్రస్ట్ చైర్మన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ..హిందూ మతంలోని పంచాంగం ప్రకారం హనుమంతుడి పుట్టిన తేదీ చైత్ర మాసం పౌర్ణమి నాడుఅని పెద్దలు చెబుతుంటారని . ఈ నేపథ్యంలో ఈ రోజు దేశ వ్యాప్తంగా హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారు. ఈ రోజున హనుమంతుడిని నియమ నిబంధనల ప్రకారం పూజలు చేసినా భక్తులకు కోరిన కోర్కెలు నెరవేరుతాయ అని భక్తుల నమ్మకం అన్నారు. అందువలన శ్రీశ్రీశ్రీ దప్పిలేస్వరి అమ్మవారి సన్నిధిలో కలిసి ఉన్న హనుమాన్ విగ్రహనికి వేకువ జాము నుండి ప్రత్యేక పూజలతో పాటు స్వామివారిని దర్శించుకోవడానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా క్యూలైన్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అనంతరం శ్రీరాముని కథలతో పాటు శ్రీశ్రీశ్రీ దప్పిలేస్వరి అమ్మవారి కథలను ఆంజనేయస్వామి కథలను వినిపించడం జరిగిందని భజన బృందం ప్రత్యేక ఆంజనేయస్వామి వేషధారణలతో స్వామివారి సన్నిధికి విచ్చేసిన భక్తులకు కన్నుల పండుగ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం శ్రీ సాయి వస్త ట్రస్ట్ లీగల్ అడ్మికేటర్ కృష్ణ మాట్లాడుతూ హిందూ మతంలో హనుమాన్ జయంతి పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అంజని పుత్రుడైన ఆంజనేయుడు పుట్టినరోజునే హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటార అన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది హనుమాన్ జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్రమైన రోజున దేశవ్యాప్తంగా హనుమాన్ విగ్రహాలతో భారీగా ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహిస్తారని. ఆంజనేయుడిని భజరంగి, మారుతీ అనే పేర్లతోనూ పిలుస్తారని. హనుమంతుడిని ఆరాధించేందుకు మంగళవారం, శనివారాలను ప్రత్యేక రోజులుగా పరిగణిచరని తెలియజేశారు. హిందూ పురాణాల ప్రకారం, చైత్ర మాసంలో శుద్ధ పౌర్ణమి రోజున హనుమంతుడు జన్మించాడని చెబుతార అన్నారు. ఈసారి హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి ప్రాముఖ్యత, శుభ ముహూర్తం, పూజా విధానాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ మేనేజర్ ఆరిఫ్ భాషా. వెంకటసుబ్బారెడ్డి తో పాటు సత్యమూర్తి .రామానాయుడు. రామ సుబ్బారావు నిమ్మకాయల రామచంద్ర రెడ్డి లక్ష్మీదేవితో పాటు పలువురు భక్తులు పాల్గొనడం జరిగింది.

# వార్త 29వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక


వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
సోమవారం 15 మే 2023














# అన్నమయ్య పుట్టిన చోటు.... తాళ్ళపాక






తన పదరచనతో తెలుగు కవితా సాహిత్యానికి వన్నె తెచ్చిన అన్నమయ్య జన్మస్థలం తాళ్ళపాక. తన సంగీత సుధా స్రవంతులతో అపురూపమైన అనుభూతిని కలిగించి 32 వేల సంకీర్తనలు రచించిన పదకవితా పితామహుడు అన్నమయ్య పుట్టినిల్లయిన తాళ్ళపాక గ్రామానికి సాహిత్యపరంగా విశేష చరిత్ర వుంది. సంగీత సాహిత్యరంగాలకు తాళ్ళపాక కవులు చేసిన సేవలు నిరుపమానం అని చెప్పవచ్చు. అన్నమాచార్యుల తాత నారాయణ సూరి మహాపండితుడు. అన్నమయ్య కుమారుడు తిరుమాలాచార్యుడు, ముని మనుమడు చిన తిరుమాలాచార్యులు, చిన్నన్న మునిమనుమడు తిరువేంగళప్పలు ఎంతో సాహిత్య సేవ చేశారు. అన్నమయ్య సంకీర్తన లక్షణమనే గ్రంథాన్ని సంస్కృత భాషలో రచించారు. దానిని ఆయన ముని మనవడు చిన తిరుమాలాచార్యులు తెలుగుభాషలోకి అనువదించారు. 32 వేల సంకీర్తనలు రచించినా కొన్ని మాత్రమే లభించడం జరిగింది. అన్నమయ్య రచనలు సరళమైన భాషలో వుండి విశేష ప్రాచుర్యంలో పొందాయి. అన్నమయ్య రచనలు అన్నీ వేంకటేశుని మీదే ఉండగా అవి భక్తి శృంగార కీర్తనలుగా, పల్లెసుద్దులుగా కోలాటాలు, లాలిపాటలు, జోలపాటలుగా ఆదరణ చూరగొన్నాయి. అన్నమయ్య భార్య తాళ్ళపాక తిమ్మక్క కూడా గొప్ప కవయిత్రి. తాళ్ళపాకలో ఒకసారి కన్నడ కవి పురందరదాసు అన్నమయ్యను కలసినప్పుడు ఆయన సంకీర్తనలు విని పులకితుడయ్యాడట. అలాగే అన్నమయ్య కూడా పురందరదాసు కన్నడభాష పరిమళానికి స్పందించారట. అదే సమయంలో పురందర దాసును కీర్తిస్తూ అన్నమయ్య కన్నడ భాష పదముల మిన్నగ కీర్తనలు వ్రాసి మెచ్చగ జగముల్ - కన్నడ కవితా పితామహు నిన్నిట జూడగ గల్గి నేధన్యునినైతిక్ అన్నడట. అన్నమయ్య కుటుంబం ద్వారా ప్రపంచ ఖ్యాతిని పొందిన తాళ్ళపాకలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఒక ధ్యాన మందిరం నిర్మించారు. అలాగే అన్నమయ్య జ్ఞాపకార్థం ఒక స్థూపం నిర్మించారు. అన్నమయ్య కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచ వ్యాప్తి చేయడంలో టిటిడి వారి కృషి ప్రశంసనీయం.










## తాళ్ళపాక అభివృద్ధిపై పాలకుల సీతకన్నుః

పచ్చని పొలాల మధ్య రాజంపేటకు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాళ్ళపాక పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి ప్రగతికి నోచుకోవడం లేదు. దశాబ్దాలు గడుస్తున్నా తాళ్ళపాక అభివృద్ధికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కృషి చేయలేదు. తాళ్ళపాకకు ఎంతో చరిత్ర ఉంది. ఇక్కడి చెన్నకేశవ దేవాలయం, సుదర్శన చక్రం చూడదగినవి. పోలి చెరువు ఈ గ్రామానికి వరప్రసాదంగా చెప్పవచ్చు. ఈ గ్రామానికి సమీపంలో తెల్లు ఉద్దగనులు ఉన్నాయి. ఇక్కడి పాటిగడ్డ తవ్వకాల్లో కొన్ని బంగారు నాణేలు, పూర్వీకులు వాడిన పరికరాలు లభించాయి. గురప్ప గడ్డ వద్ద బావి తవ్వుతుండగా ఒక సొరంగ మార్గం బయటపడింది. పదకవితా సాహిత్యానికి వన్నె తెచ్చిన అన్నమయ్య స్వస్థలమయిన తాళ్ళపాక అభివృద్ధికి చివరికి టిటిడి వారు ముందుకు రావడం జరిగింది. ఈ మేరకు వారు గ్రామాన్ని దత్తత తీసుకొని కొద్ది మేరకు కృషి చేస్తున్నారు. తాళ్ళపాకను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ గ్రామంలో సంగీత కళాశాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇంత వరకు ఆ దాఖలాలు కన్పించడం లేదు. ఇప్పటికయినా స్పందిస్తే ఒక ప్రముఖ పదకవితా పితామహుని స్వగ్రామం ద్వారా ముందు తరాలకు మరింత సాహిత్య అభిలాషలను కలిగించినవారమవుతాము.









# హిందు -ముస్లింలకు ప్రతీక నీలకంఠ్రావుపేట దర్గా ఉరుసు





ఆరు దశాబ్దాల క్రితం అదో నిర్జన ప్రదేశం అందులో రెండు సమాధులు, చుట్టూ గోడలు, సాయంత్ర ం వేళల్లో పకీర్లు చుట్టుపక్కల గ్రామాల్లో బిక్షం అడిగి తెచ్చుకుని అక్కడే బస చేస్తుంటారు. దర్గా అనే పిలవబడే ఇచ్చటికి భక్తాదులు వచ్చి తమ మొక్కులు తీర్చుకునిపోతుంటారు. ఈ దర్గా కడప జిల్లా రామాపురం మండలం నీలకంఠ్రావుపేట సమీపంలో దక్షిణ దిశగా 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం అక్కడే దర్గా ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తుంటారు.

### దర్గా చరిత్ర :

హిందు -ముస్లింల సమైక్యతకు ప్రతీకగా ఒ పవిత్ర దర్శనీయ స్థలంగా నేడు నీలకంఠ్రావుపేట దర్గా వెలుగొందుతోంది. కర్నూలు -చిత్తూరు జాతీయ రహదారి 2 కిలోమీటర్ల దూరంలో వెలసిన ఈ దర్గాలో యేటా పాల్గుణ శుద్ద పౌర్ణమి రోజున ఘనంగా మహోత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయి. మూడు రోజులపాటు ఉరుసు ఉత్సవాలు సద్గురు హాజరత్ దర్బార్ అలీషావలీ రహంతుల్లా అలైహీ , బాబా జలీల్ మస్తాన్ అలీ గారిల ఉరుసు ఉత్సవాలు సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో కన్నుల పండుగగా జరుగుతాయి. అత్యంత మహాత్మ పూర్ణతత్వమైన ఈ ప్రదేశ ం శివతత్వం అని ప్రస్తుత దర్బారు నగర్ పీఠాధిపతి సద్గురు స్వామిజీ తెలిపారు. భక్త పీఠానికి చెందిన మహా పూర్వీక పురుషులు అయిన శ్రీ హజరత్ దర్బార్ అలీషావలీ 147వ సంవత్సరంలో ఈ నిర్జన ప్రదేశంలో సజీవ సమాధిగా సిద్ధి పొందారని స్వామిజీ వివరించారు. అప్పటి అరేబియా దేశస్థులు అయిన శ్రీ హజరత్‌తో దర్బార్ షా వలీ తన భారత యాత్ర సందర్భంగా ఈ నిర్జన ప్రదేశ విశేష మహోత్సవానికి లోనై తపో శిద్ధి పొంది ఇక్కడే సమాధి పొందారని ఆయన తెలిపారు. శ్రీ దర్బార్ షావలీ ఆ నాడు నాటిన ఎండు పుల్లలు నేడు నేరేడు, జివ్వి చెట్టుగా మారాయని అన్నారున. ఆ వృక్షాలు నేటికి సజీవంగా ఉండటం ఈ స్థలం ప్రాశస్త్యం.

### దర్గాస్వామిజీ చరిత్ర :

1951లో తాను హంపీ వద్ద నీటి పారుదల శాఖలో ఉద్యోగం చేస్తుండగా గురువు ప్రభోదాను సారంగా మీ ప్రాంతానికి వచ్చాడని, 1958లో మార్చి నుంచి ఈ ప్రదేశంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని అసలు పేరు ఏమిటన్నది ఇంతవరకు ఎవరికి తెలీకపోయినా భక్తులందరికి ఆయన సద్గురు దర్గా స్వామిజీగా కొలుస్తున్నారు. హిందువులయిన స్వామిజీ మతాతీత ఆద్యాత్మిక భావాలను ప్రచారం చేస్తూ నేటికి గురువుగా కొనసాగుతున్నారు. ఈ ప్రాంతానికి వచ్చే భక్తులు దర్గాను సందర్శంచి తమ బాదలను, సమస్యలను నివేదించి వివరించి పరిష్కారం పొందుతున్నారు. ప్రత్యేకించి దర్గా శని, ఆదివారాలల్లో సందర్శకులు అధికంగా ఉంటారు. భక్తులకు అహర్నిశలు చేదోడు వాదోడులుగా ఉంటూ అంతా తానై వచ్చే భక్తులను ఎంతో ఆప్యాయత అనురాగాలతో పలకరించే రంగనాయకమ్మ తుది శ్వాస వదిలారు. కాఆ ఆమె పుట్టడం శ్రావణమాసం శనివారం కావడంతో ఆమె మరణం కూడా శనివారం కావడం విశేషం. దర్గాకు వచ్చు వచ్చు ప్రతి ఒక భక్తుడిని సమస్యలను అడిగి తెలుసుకునేది. భక్తులను అమ్మా అమ్మ అంటూ మాతృమూర్తిగా అందరి మన్నను పొందిన ఆమె సమాది దర్గాలోనే ఏర్పాటు చేసి నిత్య ఆరాదన కార్యక్రమాలుగావిస్తున్నారు.

### దర్గా సాయి మందిరం విద్యాలయం:

దర్బారు నగరు ఆశ్రమ సన్నిదిలో షిరిడి సాయినాధుని పంచలోహ విగ్రహంతో కూడిన మందిరం నిర్మించారు. ఈ దర్గాను సందర్శించిన భక్తులు వారి బాధలు స్వామికి నివేదించి పరిష్కార మార్గాలను పొందుతుంటారు. ఇక్కడ సాయి విద్యాయలంలో 1వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచిత విద్యా బోధనలతో పాటుగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించి వందలాది విద్యార్థులకు విద్యనభ్యసిస్తున్నారు. అలాగే విద్యను మెడికల్ సీట్లు పొందిన విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 10వేలు రూపాయల చొప్పున ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్వామిజి చేతులు మీదుగా అందజేస్తారు.

# చల్లని దీవెనలందించే శ్రీ లక్ష్మి నరసింహుడు
## బి.ఎర్రదుబిలోని పురాతన ఆలయం



చల్లనీ దీవెనలందించే శ్రీ లక్ష్మి నరసింహుడు లక్కిరెడ్డిపల్లె మండలంలోని బి యర్రగుడి గ్రామంలో అతి పురాతన దేవాలయం లక్ష్మి నరసింహస్వామి ఆలయంనికి శతాబ్దల చరిత్ర ఉంది విజయనగరం రాజులు కాలం కంటే ముందే వెలసింది.ఇక్కడ శ్రీచేంచు లక్ష్మి దేవి వుండడం విశేషం విజయనగర రాజులు కాలంలో ఆలయం జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు,శ్రీకృష్ణ దేవరాయులు కాలంలో ధ్వజస్ధంబాలు ఏర్పాటు చేశారు బి.యర్రగుడి ఆలయానికి మాన్యాలు అధికంగా ఉన్నాయి దాదాపు 30 ఎకరాలున్నాయి ప్రస్తుతం ఆలయంలో అబివృద్ది పనులు జరగలేదు అక్కడ ఒక్కరికి కూడ జీతభత్యాలు లేవు గ్రామస్తులిస్తున్న కానుకలతోనే కాలం వెల్లుబుచ్చుతున్నారు.సంవత్సరాలుగా పూజారికి వచ్చే వెతనాన్ని స్దానిక నాయకులు తెప్పించాలి వుంది ఆలయంలో నరసింహస్వామి విగ్రంతో పాటు ఆంజనేయ స్వామి విగ్రహలు ఉన్నాయి ఆలయం మాన్యాలతో వచ్చె ఆదాయంతో ఆలయాన్ని అబివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైన వుంది శిల్పసంపదకు పెట్టింది పేరు ఈ ఆలయం,సంస్కృతి ఆనవాళ్లైన వాడుకోవాల్సిన బాద్యత మనందరిపైనా ఉంది

# బి.కొత్తకోట ఉద్యమానికి ఐదేళ్లు

### - మన ఊరు-మన అభివృద్ధి (మేము సైతం) ఆమడ దూరం

### - ఉద్యమకారుల శ్రమ వృథా ప్రయాస!



నాడు ఉద్యమానికి సంఘీభావం తెలిపిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, మన ఊరు-మన అభివృద్ధి రిలే నిరాహారదీక్షను అప్పటి అధికార యంత్రాంగం

**బి.కొత్తకోట, మే 14, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దులో అభివృద్ధికి ఆమడ దూరంలో బి.కొత్తకోట మండలం ఉంది. బి.కొత్తకోట మండల అభివృద్ధి అంతంత మాత్రమే కావడంతో గత ఐదేళ్ల క్రితం ప్రజా సంఘాలు, యువత, రాజకీయ నాయకులు బి.కొత్తకోట అభివృద్ధికి చేయి కలిపి ఓ ఉద్యమానికి నాంది పలికారు. 2018లో బి.కొత్తకోట అభివృద్ధి నినదం మన ఊరు-మన అభివృద్ధి పేరుతో అలనాడు కొంత మంది యువత ఎనిమిది రోజుల పాటు రిలే నిరాహారదీక్ష చేశారు. అప్పట్లో మండల స్థాయి అధికారులు వారికి ఏదో మాయమాటలు చెప్పి దీక్షలు విరమింపజేసి వారి ఉద్యమం మరుగున పడేశారు. నాటికి నేటికీ బి.కొత్తకోట అభివృద్ధిలో మార్పు లేకపోవడంపై స్థానిక యువత విచారం వ్యక్తం చేస్తున్నారు. బి.కొత్తకోట మండల అభివృద్ధి కోసం నాడు యువత చేసిన ఉద్యమ స్ఫూర్తితో మేము సైతం అంటూ ఉద్యమానికి ఆనాటి ఆమ్ ఆద్మీ పార్టీ పరిశీలకురాలు సుధారాణి సంఘీభావం తెలిపి అభివృద్ధిలో వెనకంజ వేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ అలనాటి ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా అందించిన సహకారం అభినందనీయమని ప్రశంసించారు. బి.కొత్తకోట అభివృద్ధిపై అధికారులు బూటకపు హామీలు చెప్పడం చాలా బాధాకరం. ఈ విషయమై సమస్యల పరిష్కారానికి అలనాటి జిల్లా కలెక్టర్, అదికార మరియు ప్రతిపక్ష నాయకులకు, నాటి శాసనసభ్యులు, మంత్రులకు మరియు అధికార యంత్రాంగానికి వినతి పత్రాలు ఇచ్చిన కార్యక్రమాలకు యువతకు మద్దతు పలికిన ఆమ్ ఆద్మీ పార్టీ పరిశీలకురాలు సుధారాణి సంఘీభావం హర్షనీయ మన్నారు. అయినా అనుకున్న వాటిని సాధించలేకపోవడం కొంత బాధాకరం. నేడు బి.కొత్తకోట మండల కేంద్రం నగర పంచాయతీగా రూపుదిద్దుకోవడం ఓ వైపు ఆనందంగా ఉన్నా నగర పంచాయతీ స్థాయికి తగ్గట్లు అభివృద్ధి జరగలేదనే విషయం అక్షర సత్యం. బి.కొత్తకోట మండలంలో మౌలిక సదుపాయాలు, అండర్‌గ్రౌడ్ డ్రైనేజీ వ్యవస్థ, వాశ్వత తాగునీటి పరిష్కారం ప్రధాన రహదారులకు శాశ్వత మరమ్మతులు, ప్రైవేటు భవనాలకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. నూతన నగర పంచాయతీ భవన సముదాయం అందుకు తగ్గట్లు సిబ్బంది, అధికార యంత్రాంగం ఏర్పాటు చేయాల్సి ఉంది. బి.కొత్తకోట మండల కేంద్రం అభివృద్ధిపై గత ఐదేళ్ల ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ నేడు అదే స్ఫూర్తితో మండల అభివృద్ధి చెందేంత వరకు ఉద్యమ బాట పట్టడానికి పట్టణ యువతతో పాటు కలిసి వచ్చే ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులతో మద్దతుతో అనుకున్నది సాధించేంత వరకు ఎవరు ముందుకు వస్తారో వేచి చూద్దాం.

# నీటి కష్టాల నుంచి బద్వేలుకు విముక్తి కలిగేనా !

### బ్రహ్మంసాగర్ పథకం ద్వారా ప్రతి ఇంటికి నీరు



గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్యతో సతమతం కావడమే కాక, ఫ్లోరైడ్ బారిన పడి ఎంతో మంది అంగ వైకల్యం బారిన పడ్డారు. ఆ నాడు నేరుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఫ్లోరైడ్ ప్రాంతమైన ఉప్పత్తివారిపల్లె, బయనపల్లె గ్రామాల్లో పర్యటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతానికి స్వచ్ఛమైన తాగునీరు అవసరమని నాయకులు గుర్తించారు. అయితే దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బద్వేలుకు తాగునీరు అందించాలనే ధృఢ సంకల్పంతో రక్షిత మంచినీటి పథకానికి శ్రీకారం చుట్టారు. ఇందు కోసం ప్రపంచ బ్యాంక్ నిధులతో బద్వేలు ప్రాంతానికి తాగునీటిని అందించేందుకు రూ.110 కోట్ల వ్యయంతో బ్రహ్మంసాగర్ నుండి తాగునీటి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకానికి 2008లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూపకల్పన చేయగా, 2013లో బ్రహ్మసాగర్ నీటి పథకం పనులు ప్రారంభమయ్యాయి. పట్టణంలో ఉండే దాదాపు 80 వేల మంది జనాభాకు గాను 9 మిలియన్ లీటర్ల త్రాగునీటిని బ్రహ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా పట్టణానికి తాగునీటిని అందించనున్నారు. ఇందు కోసం 7 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు. ముఖ్యంగా చెముడూరు, గాంధీ నగర్, సుందరయ్య కాలని, మంగళి వీధి, మడకలవారిపల్లె, మర్తోమ నగర్, మున్సిపల్ కార్యాలయం ప్రాంతాలలో రక్షిత మంచినీటి ట్యాంకులను ఏర్పాటుచేసి, వీటి ద్వారా పట్టణంలోని ప్రతి ఇంటికి తాగునీటిని అందించనున్నారు. 2040 సంవత్సరం వరకు ఈ పథకం ద్వారా పూర్తిస్థాయిలో నీటిని అందించే విధంగా రూపకల్పన చేశారు ఇంజనీర్లు. 2040 నాటికి అప్పటి జనాభా లక్షా 40 వేలకు పైగా చేరుతుందనే అంచనాతో బ్రహ్మంసాగర్ నీటిని అందించే విధంగా తీర్చిదిద్దారు. దీనిని బట్టి బ్రహ్మంసాగర్‌లో ఎప్పటికీ 1 టిఎంసీ నీరు తగ్గకుండా ఉన్న యెడల బద్వేలులో తాగునీటి కష్టాలు తీరవని భావించారు. ఈ ప్రాజెక్టు ద్వారా బద్వేలుకు 0.25 టిఎంసీల నీటిని మాత్రమే ఉపయోగించుకోవాలని, ఎంత వేసవిలోనైనా నీటి కష్టాలను అధిగమించే విధంగా అధికారులు రూపకల్పన చేశారు. 70 శాతం ప్రపంచ బ్యాంక్ నిధులు ఉపయోగించగా, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10 శాతం మున్సిపాలిటి వెచ్చించడం జరిగింది. 2016 నాటిని ఈ పథకాన్ని పూర్తిచేసి ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. కానీ 2017 దాటి 2018 వస్తున్నా ఇంత వరకూ పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని ప్రారంభించలేదు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కాక, పాలకుల అలసత్వం కూడా ఉందని ప్రజా సంఘాలు మండి పడుతున్నాయి. ప్రతి యేటా వేసవిలో మున్సిపాలిటీలోని 26 వార్డులలో 10 వార్డులు మాత్రమే తాగునీటి సమస్య నుంచి బయట పడుతాయి. మిగిలిన 16 వార్డులలో తాగునీటి సమస్య అధికంగా ఉంటుందని, 2017 వేసవి రాక ముందే నీటి పథకాన్ని ప్రారంభించాలనుకున్న ప్రజా ప్రతినిధుల ఆశలు అడియాశలయ్యాయి. ఈ వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్ని చూసినా ఫలితం లేకుండా పోతోంది. ఎందుకంటే యుద్ధ ప్రాతిపదికన మంచినీటి అవసరాల కోసం నిధులు ఖర్చు చేయలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారు. ఇటువంటి సమయంలో మున్సిపాలిటీలో ఉన్న ట్యాంకర్ల ద్వారా, కొన్ని ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో సరఫరా చేసినా ఏమాత్రం ఫలితం లేకుండా పోతోంది. రోజు రోజుకూ జనాభా పెరిగిపోవడమే కాక, వార్డుల విస్తరణ పెరిగి పోతుండటంతో ఈ ట్యాంకర్ల వల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరడం లేదు. 10 ఇళ్ళకు మాత్రమే ట్యాంకర్ నీళ్లు ఉపయోగపడుతున్నాయి తప్ప మిగతా వారికి చుక్క నీరు అందక అలమటిస్తున్నారు. పథకం లక్ష్యం అద్భుతంగా ఉన్నా ఫలితం మాత్రం శూన్యంగా ఉంది. రక్షిత నీటి పథకం పూర్తయితే తప్ప, లేకపోతే బద్వేలు ప్రాంతానికి తాగునీటి కష్టాలు తప్పడం లేదు.

పథకం ద్వారా ప్రతి ఇంటికీ మంచినీరు : బ్రహ్మంసాగర్ ద్వారా వచ్చే నీటిని ప్రతి ఇంటికి అందించాలనే సంకల్పంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు చేస్తున్న కృషి ఎనలేనిది. కానీ అలసత్వం వల్ల ప్రతి ఇంటికీ నీరు వస్తుందనేది కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. బద్వేలు పట్టణంలో అక్రమ కుళాయి కనెక్షన్లు అధికంగా ఉన్నందున వాటిని క్రమబద్దీకరించేందుకు గతంలో అనేక చర్యలు చేపట్టారు. కొత్త కనెక్షన్లు తీసుకోవడం కన్నా పాత కనెక్షన్లనే క్రమబద్దీకరించాలని ఆదేశాలు జారీ చేయడంతో 30 శాతం లక్ష్యం నెరవేరినా 70 శాతం నెరవేరలేదు. రాబోయే రోజులలో ప్రతి ఇంటిలోను కుళాయి ఉండాలి, వాటికి మీటర్లు బిగించాలి. అపుడే నీటి సమస్య ఉండదనే ఉద్దేశ్యంతో మున్సిపాలిటీ చేపడుతున్న ప్రక్రియకు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. మీటర్లు బిగిస్తారనే ఆందోళనలో ఉన్న ప్రజలు ప్రస్తుతం తాగునీరు 6 నెలల పాటు ఉచితంగా ఇచ్చాక వాటిపై దృష్టి పెడుతామనే ఆలోచనతో అధికారులు ఉండటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని వార్డులలో చుక్కనీరు కూడా కుళాయిల ద్వారా రావడం లేదు. అలాంటి వాటికి కూడా పైపులైన్లు ఏర్పాటుచేసి కుళాయిల ద్వారా నీరందించాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే ప్రయోగాత్మకంగా పనులు నిర్వహిస్తున్నారు. నీరు స్వచ్ఛంగా వస్తున్నా ఉన్న లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నంలో అధికారులు ఉన్నారు. ప్రతి ఇంటికి నీరందించి మున్సిపాలిటీలో సమస్య తీర్చడమే కాక, మీటర్ల ద్వారా ఆదాయం పొందాలనే ప్రణాళికలు రూపొందించారు పాలకులు, అధికారులు. దీనికి ప్రజలు ఏవిధంగా స్వాగతిస్తారో వేచి చూడాలి.

బ్రహ్మంసాగర్‌లో 1 టిఎంసీ తగ్గితే పరిస్థితేంటి : ఎన్ని కష్టాలు వచ్చినా వేసవి వల్ల ఎండలు ఉజ్రుంభించి చెరువులు ఎండినా, సాగర్‌లలో నీరు లేకపోయినా 1 టిఎంసీ బ్రహ్మంసాగర్‌లో ఉంటేనే బద్వేలుకు తాగునీరు అందుతుంది. ఒకవేళ రాబోయే రోజులలో ప్రకృతి కన్నెర్ర చేసి బ్రహ్మంసాగర్‌లో నీటి చుక్క లేదంటే మాత్రం ప్రజలు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ప్రతి ఇంటికి కుళాయి ఇస్తే ఇక బోర్లను కూడా ఉపయోగించకుండా ప్రజలు నీళ్ళను యధేచ్ఛగా వాడుకునే పరిస్థితి ఏర్పడుతుంది. అలా ఏర్పడిన కొద్ది రోజుల తరువాత మన విధిరాత బాగలేకపోతే, బోర్లు పూర్తిగా ఇంకిపోయి బోర్ల గుండా నీరు రాకపోతే ఉన్న నీటి పథకం ద్వారా కుళాయిలకు నీరందకపోతే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో మాత్రం ఇంజనీర్లు అంచనా వేయలేదు. నీళ్లు ఉంటాయని, బ్రహ్మంసాగర్‌లో ఎన్ని సంవత్సరాలైనా 1 టిఎంసీకి తగ్గకుండా ఉండక పోతాయా అనే ఉద్దేశ్యంతో మన ఇంజనీర్లు 0.25 టిఎంసీల నీటిని వాడుకునే విధంగా రూపకల్పన చేశారు తప్ప, వాటికి కూడా ప్రత్యామ్నాయ మార్గాలు చేయలేదు. ఈ పథకం 20 ఏండ్లకు పూర్తయ్యాక ఏ విధమైన చర్యలు తీసుకుంటారో అప్పటి పరిస్థితిని బట్టి అంచనా వేసే పరిస్థితులు అధికారులు చేసినా ప్రజలు మాత్రం వాటిని ఏ విధంగా అధిగమిస్తారో వేచి చూడాలి.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం



**ప్రొద్దుటూరు, మే 14 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు పట్టణం వసంతపేటలో వెలసిన నూతన శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మూడవరోజు ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7 నుండే విశేష పూజలు హోమాలు నిర్వహించారు అనంతరం వేదమంత్రాలు సన్నాయి నీలాల మధ్య శ్రీ సీతారాముని కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వినియోగం చేశారు ఈ కార్యక్రమం నిర్వహించిన వారిలో మార్తల రామచంద్రారెడ్డి జి గురు శేఖర్ రెడ్డి మార్తల మునిరెడ్డి దేవి రెడ్డి చిన్ని రెడ్డి మల్లికార్జున యాదవ్ మేరువ ప్రసాద్ హరీష్ జీ లక్ష్మీనారాయణ అనిల్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి బద్వేలు గురువి రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయింతి



**గోపవరం,మే 14 ప్రభాతవార్త;**

మండలంలోని నెల్లూరు బద్వేలు ప్రధాన రహదారిలో వెలసిన మహిమాణ్విత శ్రీ అభయాజనేయ స్వామి జయింతి వేడుకలను అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు.ఉదయం నుంచి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలను నిర్వహించరు.ఆలయ నిర్వాహకులు చంద్రకల,సాయిత్రిల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి సమీస గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు హాజరై తీర్ద ప్రసాదాలతో పాటు అన్నదానాన్ని కూడా స్వీకరించారు.కాగా కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రముఖ వ్యాపార వేత్త నాగేద్రరెడ్డి ఏర్పాటు చేసారు.కార్యక్రమంలో వల్లెరవారిపల్లె లో వెలసిన శ్రీ లక్ష్మనరసింహ స్వామి ఆలయ పూజారి పెంచలయ్య.సమీప గ్రామాలకు చెందిన భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# పసిడిపురిలో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు



**ప్రొద్దుటూరు, మే 14 ప్రభాతవార్త :**

హనుమ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని అన్ని హనుమాన్ ఆలయాలలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక గోక్షీర, పంచామృతఅభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, వడమాల సేవ, ప్రత్యేక పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### హనుమత్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

స్థానిక విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్, ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో ఆదివారం హనుమత్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నామ ఎరుకల ఆశ్రమంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నుండి దాదాపు 300 మందితో గాంధీ రోడ్డు కూడలి నుండి రామేశ్వరం సర్కిల్, గురువయ్య తోట, బొల్లవరం, వైఎంఆర్ కాలనీ, వివేకానంద క్లాత్ మార్కెట్, రాజీవ్ సర్కిల్, శివాలయం నుండి మైదుకూరు రోడ్ లోని హనుమంతుని దేవాలయం వరకు ఈ యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో పాల్గొన్న అన్ని హైందవ సంఘాలు మరియు కుల సంఘాలు పాల్గొని యాత్ర విజయవంతం చేశారు

### హనుమత్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు మండలం నరసింహపురం గ్రామంలో లిచిన్మయి మిషన్‌లి వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా ఆయనను ఆహ్వానించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాచమల్లు, అనంతరం హోమం కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




# చల్లని దీవెనలందించే శ్రీ లక్ష్మి నరసింహుడు
## బి.ఎర్రదుబిలోని పురాతన ఆలయం

చల్లనీ దీవెనలందించే శ్రీ లక్ష్మి నరసింహుడు లక్కిరెడ్డిపల్లె మండలంలోని బి యర్రగుడి గ్రామంలో అతి పురాతన దేవాలయం లక్ష్మి నరసింహస్వామి ఆలయంనికి శతాబ్దల చరిత్ర ఉంది విజయనగరం రాజులు కాలం కంటే ముందే వెలసింది.ఇక్కడ శ్రీచేంచు లక్ష్మి దేవి వుండడం విశేషం విజయనగర రాజులు కాలంలో ఆలయం జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు,శ్రీకృష్ణ దేవరాయులు కాలంలో ధ్వజస్ధంబాలు ఏర్పాటు చేశారు బి.యర్రగుడి ఆలయానికి మాన్యాలు అధికంగా ఉన్నాయి దాదాపు 30 ఎకరాలున్నాయి ప్రస్తుతం ఆలయంలో అబివృద్ది పనులు జరగలేదు అక్కడ ఒక్కరికి కూడ జీతభత్యాలు లేవు గ్రామస్తులిస్తున్న కానుకలతోనే కాలం వెల్లుబుచ్చుతున్నారు.సంవత్సరాలుగా పూజారికి వచ్చే వెతనాన్ని స్దానిక నాయకులు తెప్పించాలి వుంది ఆలయంలో నరసింహస్వామి విగ్రంతో పాటు ఆంజనేయ స్వామి విగ్రహలు ఉన్నాయి ఆలయం మాన్యాలతో వచ్చె ఆదాయంతో ఆలయాన్ని అబివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైన వుంది శిల్పసంపదకు పెట్టింది పేరు ఈ ఆలయం,సంస్కృతి ఆనవాళ్లైన వాడుకోవాల్సిన బాద్యత మనందరిపైనా ఉంది

